అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :169 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 21 - డిసెంబర్ - 2025

## బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ

- మమతా బెనర్జీ ప్రభుత్వంపై విమర్శలు
- బెంగాల్ ప్రభుత్వం చొరబాటుదారులను కాపాడుతోందని ఆరోపణ
- అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా సవరణను వ్యతిరేకిస్తోందని విమర్శ
- మమత పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి రాజ్యమేలుతున్నాయని వ్యాఖ్య
- బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం



పశ్చిమ బెంగాల్‌లోని నాడియాలో జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పొగమంచు కారణంగా ర్యాలీ ప్రాంతానికి చేరుకోలేకపోయిన ఆయన, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అధికార టీఎంసీ ప్రభుత్వం బెంగాల్‌లో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆయన ఆరోపించారు. అందుకే రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని అన్నారు. మమతా బెనర్జీ పాలనలో బెంగాల్లో అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని మోదీ దుయ్యబట్టారు. ఇటువంటి మహా జంగిల్ రాజ్‌కు తగిన బుద్ధి చెప్పాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. తృణమూల్ నేతలు, ఆ పార్టీ బీజేపీని ఎంత వ్యతిరేకించినప్పటికీ బెంగాల్ అభివృద్ధిని మాత్రం - మిగతా 2 లో

## సిరియాలో అమెరికా వైమానిక దాడులు



2 లో

- ఐసిస్ కేంద్రాలే టార్గెట్
- 70కి పైగా దాడులతో ఉగ్రవాద శిబిరాల్లో బీభత్సం సృష్టించిన ఎయిర్ ఫోర్స్
- అమెరికా ఆపరేషన్ 'హాక్ఐ'.. భారీ సంఖ్యలో ఉగ్రవాదులు హతం!
- అమెరికన్లపై ఐసిస్ జరిపిన దాడులకు జవాబిచ్చాం.. పెంటగాన్ వ్యాఖ్య

## ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్



- సోనియా గాంధీ తీవ్ర విమర్శలు
- గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్నారన్న సోనియా
- మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆరోపణ
- ఈ నల్ల చట్టంపై పోరాటానికి సిద్ధమన్న సోనియా

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బుల్డోజర్ నడుపుతోందని ఆమె శనివారం ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ - మిగతా 2 లో

## హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు అరెస్టు



2 లో

- కొత్త సంవత్సరం వస్తున్న నేపథ్యంలో తనిఖీలు
- చేపట్టిన పోలీసులు
- 330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం
- వరంగల్, మియాపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆరుగురి అరెస్టు

## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు



2 లో

- రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది
- కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్య
- కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపు నిర్ణయిస్తామని వెల్లడి
- రేవంత్ రెడ్డిని మాత్రం తాను ఫుట్‌బాల్ ఆడుకుంటానని వ్యాఖ్య
- తాను ఫెయిల్యూర్ లీడర్‌ను కాదన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో 7 ఉప ఎన్నికల్లో ఓడిపోయారని వ్యాఖ్య

### ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి

## రేవంత్ రెడ్డి ఆగ్రహం!

- పంచాయతీ ఎన్నికల ఎఫెక్ట్
- 16 మంది ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అసహనం!
- రెబల్స్‌తో సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడంపై అసహనం
- ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలన్న అధిష్ఠానం
- పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశానికి హాజరు



పంచాయతీ ఎన్నికల్లో సరిగ్గా పని చేయలేదంటూ 16 మంది ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం టెలికాన్ఫరెన్స్ నిర్వహించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఈ సందర్భంగా, పలు ప్రాంతాల్లో రెబల్స్‌ను సమన్వయం చేయలేకపోయారంటూ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ - మిగతా 2 లో

## మీ సేవ అభినందనీయం



2 లో

- ప్రభుత్వ టీచర్‌పై మంత్రి లోకేశ్ ప్రశంసలు
- ప్రభుత్వ టీచర్ మోటూరి మంగారాణిని ప్రశంసించిన మంత్రి లోకేశ్
- యూట్యూబ్ ఛానల్ ద్వారా వినూత్నంగా విద్యాబోధన
- ప్రమాదానికి గురైన విద్యార్థికి అండగా నిలిచిన సేవా స్ఫూర్తి
- మంగారాణి వంటి వారితోనే ఏపీ మోడల్ విద్య సాధ్యమన్న లోకేశ్

### స్వర్ణాంధ్ర

## స్వచ్ఛాంధ్ర'

- జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు
- సీఎం చంద్రబాబు
- అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తామన్న సీఎం చంద్రబాబు
- జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదన్న సీఎం
- అనకాపల్లి జిల్లాలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో చంద్రబాబు
- ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుంది - అందులో ప్రజలు భాగస్వాములైతేనే అది శాశ్వతమవుతుంది
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు
- అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి




ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అది తాత్కాలికమే అవుతుందని, అందులో ప్రజలు భాగస్వాములైతేనే అది శాశ్వతమవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన తాళ్లపాలెంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛ భారత్‌పై నివేదిక ఇవ్వాలని గతంలో ప్రధాని కోరారని, ఆయన కోరిక మేరకు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలోనే అనేక మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. "అందరి ఆరోగ్యం కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి. యూజ్ రికవరీ, రీయూజ్ విధానంతో - మిగతా 2 లో

## పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది




- రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్
- 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన పవన్ కల్యాణ్
- ఉభయ గోదావరి జిల్లాలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- పవన్ కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక అభినందనలు
- లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేయనున్నారు. ఈ కార్యక్రమంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ - మిగతా 2 లో

# బీమా భయాలు




భారత బీమా మార్కెట్ మీద పట్టుసాధించాలని విదేశీకంపెనీలు ఉత్సాహపడటమే కాదు, నానాటికీ ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో, వాటి పూర్తిస్థాయి ప్రవేశానికి ప్రభుత్వం తలుపులు బార్లా తెరిచింది. అందరికీ బీమాఅందరికీ రక్షణ అని అందరికీ నచ్చే, నమ్మకాన్ని ఇచ్చే ఓ చక్కని పేరు బిల్లుకు పెట్టి, 1938నాటి బీమా చట్టం మొదలు నిన్నమొన్నటి వరకూ ఉన్న పలుచట్టాలను ఇందుకోసం ప్రభుత్వం సవరించింది. నూరుశాతం విదేశీప్రత్యక్ష పెట్టుబడికి ఇలా తలుపులు పూర్తిగా తెరవడం ద్వారా ఈ దేశంలోని ప్రతీ పౌరుడికీ 2047నాటికి కచ్చితంగా బీమా కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం సులువుగా నెరవేరుతుందట.విదేశీ ప్రత్యక్షపెట్టుబడులకు ద్వారాలు కొద్దికొద్దిగా తెరుస్తున్నప్పుడల్లా ప్రభుత్వం కొన్ని అంశాలను బలంగా ముందుకు తెస్తుంది. జీవితబీమా, ఆరోగ్యబీమాల విస్తృతి మనదేశంలో బహుస్వల్పమని, పాతికేళ్లక్రితం వరకూ ఈ రంగం పూర్తిగా ప్రభుత్వ గుత్తాధిపత్యంలో ఉండిపోవడం వల్ల అది ఎదగాల్సినంత ఎత్తుకు ఎదగలేదన్నది వాదన. బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డిఎ) ఏర్పాటుద్వారా ఈ రంగాన్ని ప్రైవేటుకు తెరిచేవరకూ అది బలపడలేదని, ఆ తరువాత కూడా ప్రభుత్వపరంగా ఎన్ని ప్రయత్నాలు జరిగినా ప్రజల్లోకి దూకుడుగా విస్తరించలేకపోయిందని అంటారు. ఈ పేరిట, వాజపేయి హయాంలో చిన్నగా మొదలైన ఎఫ్‌డిఐ ప్రవేశాన్ని ఆ తరువాత మరో నాలుగేళ్ళకు కాంగ్రెస్ హయాంలో మరింత హెచ్చించేందుకు ఓ బలమైన ప్రయత్నం జరిగింది కానీ, యూపీఏకు వెన్నుదన్నుగా ఉన్న వామపక్షాలతో పాటు, బీజేపీ కూడా 49శాతం చేయడానికి ఒప్పుకోక ఆగిపోయింది. మంచి సంఖ్యాబలంతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం వచ్చీరావడంతోనే ఎఫ్‌డిఐని 49శాతం చేసి, ఆ తరువాత డెబ్బయ్‌నాలుగుశాతానికీ, ఇప్పుడు ఏకంగా నూరుశాతానికీ అనుమతించడంతో పాతికేళ్ళ తర్జనభర్జనలకు పూర్తిగా తెరపడినట్టే. ఇప్పటివరకూ జీడీపీలో రమారమి మూడుశాతం వాటాకు పరిమితమైపోయిన బీమా రంగం ఇకపై అద్భుతమైన వేగంతో ఎదుగుతుందనీ, విదేశాల్లో మాదిరిగా ఆరున్నరశాతానికి తాకుతుందని పాలకుల ఆశ. ఎఫ్‌డిఐలతో బలోపేతమైన ప్రైవేటుసంస్థలు రాబోయే రోజుల్లో పెట్టుబడులతో, సరసమైన ఉత్పత్తులతో బీమాను ద్విగుళం బహుళం చేస్తాయని, పెరిగిన పోటీతో ఉద్యోగ ఉపాధి అవకాశాలూ విస్తరిస్తాయని ప్రభుత్వం అంచనాలు కడుతోంది.సహజంగానే భయాలూ, భిన్న వాదనలూ కూడా ఉంటాయి. స్థానిక కంపెనీల్లో భాగస్వాములుగా ఉన్న విదేశీసంస్థలు తామే పూర్తిగా టేకోవర్ చేసే పరిస్థితుల్లో నియంత్రణ ఎలా అన్న ప్రశ్న ఉండనే ఉంది. బీమా కంపెనీతో బీమాయేతర కంపెనీ విలీనాన్ని అనుమతించడంపైనా ప్రశ్నలు ఉన్నాయి. చైర్మన్, ఎండి, సీఈవోలలో కనీసం ఒక్కరు భారతీయ పౌరుడు కావాలన్న నిబంధన బాగున్నప్పటికీ, కంపెనీ కష్టాల్లోకి జారుకున్నాక వీరు చేసేదీ, ప్రభుత్వం చేయగలిగేదీ ఏమిటని కొందరి ప్రశ్న. విదేశీవాటా పరిమితంగా ఉన్నప్పుడు ప్రభుత్వాలు ఎన్ని హామీలైన ఇవ్వవచ్చు. కానీ, వందశాతం చేరికతో ఇక్కడి జనం సొమ్ము ఇక్కడ ఖర్చుకాకుండా విదేశాలకు తరలిపోతుందనో, దేశీయపొదుపు అన్యుల చేతుల్లో పడి ఆవిరైపోతుందనో భయాలు కలగడం సహజం. ఐఆర్‌డిఎకు మరిన్ని అధికారాలు కట్టబెట్టి, వినియోగదారుడు కేంద్రంగా కొత్తమార్పులు చేశామని ప్రభుత్వం చెబుతోంది కనుక, ఆయా కంపెనీల నిర్వహణ, వాటిపై నియంత్రణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని నమ్మాలి. విదేశీ కంపెనీలు ఆర్జించిన లాభాలు సరిహద్దులు దాటిపోకుండా తిరిగి ఇక్కడే పెట్టుబడులవుతాయని ఆశించాలి.నూరుశాతం ఎఫ్‌డిఐతో విదేశీ కంపెనీలు తక్కువ మూలధనంతో ఇకపై ఇక్కడ వ్యాపారాలు మొదలుపెట్టుకోవచ్చు, ప్రైవేటు రంగంలో విదేశీ కంపెనీలదే ఇష్టారాజ్యం కావచ్చు. భారతదేశ బీమారంగంలో అన్నీ విదేశీ కంపెనీలే ఉన్నా ఆశ్చర్యపడనక్కరలేదు. ఇప్పటివరకూ 65శాతం వాటాతో అతిబలంగా ఉన్న ప్రభుత్వరంగ ఎల్ఐసికి ఇది పెద్ద పరీక్ష. అమెరికా మీద ఆగ్రహం కలిగినా, చైనామీద చిరాకు వచ్చినా మన నాయకులకు తక్షణమే గుర్తుకు వచ్చే స్వదేశీ నినాదం ఇలా విదేశీపెట్టుబడులకు తలుపులు తెరుస్తున్నప్పుడు గుర్తుకురాకపోవడం ఆశ్చర్యం. స్వదేశీ ముద్దు, విదేశీ వద్దు అంటున్నవారే ఈ దేశ ప్రజలను తమ జీవితాలను, ప్రాణాలను, భద్రతను విదేశీ సంస్థల చేతుల్లో పెట్టి భద్రంగా ఉండమని భరోసా ఇస్తున్నారు.

## పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం ఫలించింది

**మొదటిపేజీ తరువాయి** – మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మంత్రి లోకేశ్ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పారు."ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే ఈ 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' పట్ల అభినందనలు తెలియజేసినందుకు మిత్రుడు, సహచర మంత్రివర్యుడు నారా లోకేశ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారిని నిరంతరం స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు, ఆవిడ జన్మించిన గోదావరి నేల నుంచి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్ లో స్పందించారు.

## మీ సేవ అభినందనీయం

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై ప్రశంసల వర్షం కురిపించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని లాలాచెరువు నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు మోటూరి మంగారాణి సేవానిరతిని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఓ పోస్ట్ పెట్టారు.అంకితభావం, సేవా దృక్పథంతో మంగారాణి విధులు నిర్వర్తిస్తున్నారని లోకేశ్ అభినందించారు. తరగతి గది బోధనకే పరిమితం కాకుండా రైమ్స్, ఆటల ఆధారిత పాఠాలు, స్ఫూర్తి కథలు, 3డి యానిమేషన్ వీడియోలు రూపొందించి 'మీఖఅస్త్రుతీఖఅఱ నావంంశీఅం' అనే యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విధంగా లక్షలాది మంది విద్యార్థులకు విద్యను చేరువ చేస్తున్న ఆమెకు హ్యాట్సాఫ్ చెప్పారు.మంగారాణి సేవా స్ఫూర్తిని కూడా లోకేశ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇటీవల అదే పాఠశాల విద్యార్థి సత్తి చరణ్ తేజ్ ప్రమాదానికి గురికాగా, తోటి ఉపాధ్యాయులతో కలిసి విరాళాలు సేకరించి ఆ బాలుడి వైద్యానికి అండగా నిలిచారని గుర్తుచేశారు.రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన మంగారాణి.. టెక్స్ట్ బుక్ రైటర్‌గా, టీచర్ ట్రైనర్‌గా కూడా సేవలు అందిస్తున్నారని లోకేశ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని చాటిచెబుతున్న మంగారాణి వంటి ఉపాధ్యాయుల కృషితోనే 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' కల సాకారం అవుతుందని ఆయన తన పోస్టులో ఆశాభావం వ్యక్తం చేశారు.

## బెంగాల్ ర్యాలీలో వర్చువల్‌గా మాట్లాడిన మోదీ

**మొదటిపేజీ తరువాయి** – తాము ఎప్పుడూ ఆపబోమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులను మమత ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు. మమతా బెనర్జీ పాలనలో ఉద్రిక్తతలు, అల్లర్లు, బెదిరింపులతో విసిగిపోయిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. బీహార్ ఎన్నికల ఫలితం బెంగాల్ ఎన్నికల్లో తమ విజయానికి మార్గం సుగమం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం!

**మొదటిపేజీ తరువాయి** – ఇన్‌ఛార్జ్‌లపై రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు.రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం ద్వారా పార్టీకి తీరని నష్టం చేశారని సీఎం అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12,733 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 7,000కు పైగా స్థానాల్లో గెలవగా, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 3,502కు పైగా స్థానాల్లో, బీజేపీ 688 స్థానాల్లో విజయం సాధించారు. తమకు పట్టున్న కొన్ని స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

# జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు




**మొదటిపేజీ తరువాయి** – ముందుకెళ్లాలి. వాడిన ప్లాస్టిక్ ఇస్తే డబ్బు ఇచ్చేలా చూస్తున్నాం. వ్యర్థాలను వనరుగా, ఆస్తిగా మారుస్తున్నాం. ఉత్తమ పారిశుధ్య కార్మికులకు అవార్డులు ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఏపీని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారుస్తాం. ఇప్పటికే సచివాలయంలో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాం. గత ప్రభుత్వం వదిలిన 86 లక్షల టన్నుల చెత్తను తొలగించాం. రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. జనవరి 26 నాటికి ఏ రోడ్డుపైనా చెత్త కనిపించకూడదు. ప్రస్తుతం 26 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. అవసరమైతే 100 రథాలు ఏర్పాటు చేసి పొడిచెత్త సేకరిస్తాం.మీరు ఇచ్చిన పొడిచెత్తకు డబ్బు కూడా ఇస్తాం. ఇంట్లో చెత్త ఊడ్చి రోడ్డుపై వేయడం మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి. రోడ్లు కూడా మనవే. అర్బన్ ప్రాంతాల్లో డోర్ టూ డోర్ చెత్త సేకరిస్తారు. ఇంట్లో చెత్తను మీరే కంపోస్ట్‌గా తయారు చేసుకోవచ్చు. పట్టణాల్లో 5 లక్షల ఇళ్లలో, గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారు చేయాలనేది లక్ష్యం. వీలున్న ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. ఇంటిచుట్టూ స్థలం ఖాళీగా ఉన్నా ఎక్కడికో వెళ్లి కూరగాయలు కొంటున్నారు. కూరగాయలు ఇంట్లోనే పండించుకుంటే అందరికీ ఆరోగ్యం, డబ్బు ఆదా అవుతుంది. ఉత్తరాంధ్రలో సేకరించిన చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నారు. చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి చేసే మరో 6 ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. మార్చి నాటికి గోబర్ యూనిట్లు పూర్తి చేస్తాం" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. "అక్టోబరు 2 తర్వాత రాష్ట్రంలో ఎక్కడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కనిపించకూడదు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల పునర్వినియోగం దిశగా చర్యలు చేపట్టాం. గ్రామాల్లో కూడా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాల్సిందే. ఏం పని చేశామో మాకు మేమే బేరీజు వేసుకుంటున్నాం. కలెక్టర్లు, ఎస్పీల పనితీరునూ బేరీజు వేస్తున్నాం. రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనదే. మేం వచ్చాక అనకాపల్లి జిల్లాను శరవేగంగా అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాకు 46 పరిశ్రమలు వస్తున్నాయి. రాంబిల్లి, పూడి, నక్కపల్లి, మాకవరపాలెంలో పరిశ్రమలు వస్తున్నాయి. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో పరిశ్రమలు వస్తున్నాయి. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చాం" అని చంద్రబాబు తెలిపారు."కిలో అరకు కాఫీ రూ.10 వేల ధర పలికింది. ఆన్‌లైన్‌లో పెట్టిన అరకు కాఫీని రెండు గంటల్లోనే కొనేశారు. ఇప్పుడు ప్రజలంతా పంచదార మానేసి, బెల్లం వాడుతున్నారు. ప్రతిచోటా బెల్లం, దాని ఉత్పత్తుల వినియోగం బాగా పెరిగింది. అనకాపల్లి జిల్లా రైతులు ఆర్గానిక్ బెల్లం తయారు చేయాలి. ఆర్గానిక్ బెల్లాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయవచ్చు. ఇప్పుడు ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోంది. విశాఖకు డేటా సెంటర్లు, నాలెడ్జ్ సెంటర్లు వస్తున్నాయి. అలాగే స్టీల్ సిటీ, అల్యూమినియం సిటీ వస్తున్నాయి. ఇవన్నీ వస్తే ఉమ్మడి విశాఖ జిల్లా రూపురేఖలు మారతాయి.మన అభివృద్ధి యజ్ఞాన్ని భగ్నం చేసేందుకు రాక్షసులు వస్తున్నారు. టీచర్లు, కానిస్టేబుల్ ఉద్యోగాలపైనా కోర్టులకు వెళ్తున్నారు. ఎందరు అడ్డుకున్నా రాష్ట్ర ప్రగతి ఆగదు. విశాఖలో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం. యోగా డే కార్యక్రమాన్ని ప్రధాని మోదీ కూడా మెచ్చుకున్నారు. విశాఖను ఏఐ, డేటా, యోగా సెంటర్‌గా మారుస్తున్నాం. గత ప్రభుత్వం సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేసింది. గంజాయి పంటలను కాఫీ తోటలుగా మార్చిన ఘనత మా ప్రభుత్వానిదని" చంద్రబాబు వెల్లడించారు.

# సిరియాలో అమెరికా వైమానిక దాడులు

**మొదటిపేజీ తరువాయి** – సిరియాలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా అమెరికా సైన్యం భారీ ఎత్తున ప్రతీకార దాడులు నిర్వహించింది. శనివారం తెల్లవారుజామున అమెరికా సెంట్రల్ కమాండ్ నేతృత్వంలో జరిగిన ఈ వైమానిక దాడులు ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాయి. సిరియాలోని ఎడారి ప్రాంతాల్లో ఉన్న ఐసిస్ శిక్షణ కేంద్రాలు, ఆయుధ గిడ్డంగులు మరియు కమ్యూనికేషన్ కేంద్రాలపై అమెరికా యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. 'ఆపరేషన్ హాక్ఐ' పేరుతో ఎయిర్ ఫోర్స్ చేపట్టిన ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం. ఇటీవల అమెరికా సైనికులు, మిత్రదేశాల దళాలపై ఐసిస్ జరిపిన దాడులకు సమాధానంగానే ఈ భారీ ఆపరేషన్ చేపట్టినట్లు అమెరికా రక్షణ శాఖ(పెంటగాన్) స్పష్టం చేసింది. ఐసిస్ ఉగ్రవాదులు మళ్లీ పుంజుకోకుండా మరియు భవిష్యత్తులో దాడులు చేయకుండా వారి సామర్థ్యాన్ని దెబ్బతీయడమే ఈ దాడుల ప్రధాన ఉద్దేశమని సెంట్రల్ కమాండ్ పేర్కొంది.గత కొన్ని రోజులుగా మధ్యప్రాచ్య దేశాల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, అమెరికా నేరుగా సిరియాలో రంగంలోకి దిగడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. సిరియాలో ప్రస్తుతం వెయ్యి మందికి పైగా అమెరికన్ సైనికులు ఉన్నారని సమాచారం. ఈ క్రమంలోనే సిరియాలో ఐసిస్ ముప్పును పూర్తిగా తొలగించే వరకు తమ పోరాటం ఆగదని అమెరికా సైనిక వర్గాలు స్పష్టం చేశాయి.



# ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్



**మొదటిపేజీ తరువాయి** – కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో వీబీ-జీ రామ్ జీ బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు.అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు."20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి** – రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ రేపు అన్ని విషయాలపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు.అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సొంత పార్లమెంటు స్థానాన్ని కూడా గెలిపించలేకపోయారని విమర్శించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు అని ఆయన అన్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లల్లో జరుగుతున్నాయో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లును రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ అని ఆయన ఆరోపించారు. సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుంది రేవంత్ రెడ్డేనని అన్నారు. తాను ముఖ్యమంత్రి ఇంట్లోని మహిళలు, పిల్లలు, మనవడి గురించి మాట్లాడనని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వలె తాను కుటుంబ సభ్యుల గురించి మాట్లాడి చిల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.



## హైదరాబాద్, వరంగల్ నగరాల్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు అరెస్టు

**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్ నగరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురిని ఈగల్ టీమ్ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలో ప్రతి సంవత్సరం కొత్త సంవత్సర వేడుకల సమయంలో పెద్ద ఎత్తున డ్రగ్స్ పట్టుబడుతుండటం ఆనవాయతీగా వస్తోంది. మత్తు పదార్థాల వ్యాపారంలో 80 నుంచి 90 శాతం డిసెంబర్ – జనవరి మధ్య జరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.రాష్ట్రంలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేసిన పోలీసులు, వారి నుంచి 330 గ్రాముల గంజాయి, 3 గ్రాముల కొకైన్, 11.5 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ జిల్లాలో ముగ్గురు గంజాయి సరఫరాదారులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 80 గ్రాములు, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఆంధ్రప్రదేశ్,



# ఒక గొప్ప నాయకుడిని ఒక కులానికి పరిమితం చేస్తారా?

**పవన్ కల్యాణ్**

**గొప్ప నాయకులకు కులాలను ఆపాదించవద్దన్న పవన్ కల్యాణ్**

**పొట్టి శ్రీరాములును ఒక కులానికి పరిమితం చేయడంపై ఆవేదన**

**ఉభయగోదావరి జిల్లాల్లో అమరజీవి జలధార ప్రాజెక్టుకు శంకుస్థాపన**

**రూ.3,050 కోట్ల వ్యయంతో సురక్షిత తాగునీటి పథకం**

**బూర్గుల, పొట్టి శ్రీరాములు త్యాగాలను స్మరించుకున్న ఉపముఖ్యమంత్రి**

మహనీయులకు, గొప్ప నాయకులకు కులాలను అంటగడితే మనం ఎప్పటికీ భారతీయులుగా ఎదగలేమని, కేవలం కులాల సమూహంగానే మిగిలిపోతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.3,050 కోట్ల వ్యయంతో చేపడుతున్న 'అమరజీవి జలధార' ప్రాజెక్టు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. అంబేద్కర్, గాంధీ, పొట్టి శ్రీరాములు వంటి వారు అందరి కోసం ఆలోచించిన గొప్పవారని, వారిని కులాలకు అతీతంగా చూడాలని సూచించారు. గతంలో తాను పొట్టి శ్రీరాములు జయంతి నాడు నివాళులు అర్పించేందుకు వెళ్తే, ఆయన విగ్రహం ఒక ఆర్యవైశ్య సత్రం వద్ద ఉందని చెప్పారని, ఆ రోజు తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజలందరి కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తిని ఒక కులానికి, నెల్లూరు జిల్లాకు పరిమితం చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 5 జిల్లాల్లో 'అమరజీవి జలధార' వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు 'అమరజీవి' అని పేరు పెట్టడానికి బలమైన కారణం ఉందని వివరించారు. తెలుగువారంతా ఏకం కావాలని ముఖ్యమంత్రి పదవిని త్యాగం చేసిన బూర్గుల రామకృష్ణారావు, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు తనకు ఎంతో ఇష్టమైన నాయకులని, వారి త్యాగాలను స్మరించుకుంటూనే ఈ పథకానికి ఆ పేరు పెట్టినట్లు స్పష్టం చేశారు.



# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల





**అక్షర విజేత దేవరకద్ర : –** దేవరకద్ర మండల పరిధిలోని డోకూరు గ్రామ సమీపంలోని గల తపోవన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రిన్సిపల్ గా జనని, వైస్ ప్రిన్సిపాల్ గా నవీన, ఎంఈఓ గా సౌమ్య, డిప్యూటీ ఎంఈఓ గా కరుణశ్రీ, డీఈవో గా స్వాతి, డిప్యూటీ డీఈవో గా అనూష, కలెక్టర్ గా సంగీత, డిప్యూటీ కలెక్టర్ గా వైష?వి, కరస్పాండెంట్ గా మౌనిక, అకౌంటెంట్ గా బాలకృష?, అటెండర్ గా మదన్, గౌతమ్, మిగతా 50 మంది విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

# జంగం సంగయ్య పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

### నిందితులను పోలీసులు వెంటనే పట్టుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జంగం సంగయ్య పై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి రాజు అన్నారు. శనివారం ధరూర్ మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగలి రాజు మీడియాతో మాట్లాడుతూ,సర్పంచ్ భర్తపై దుండగులు దాడి చేయడం సరి కాదని ఆయన స్పష్టం చేశారు. సర్పంచ్ గా ఆయన భార్య విజయాన్ని, ప్రమాణ స్వీకరణ కాకముందే ఇలాంటి చర్యకు పాల్పడ్డారు.పోలీస్ అధికారాలు వెంటనే దుండగులను పట్టుకోవాలని మంగలి రాజు అన్నారు. సర్పంచ్ భర్త కే న్యాయం చెయ్యకపోతే సామాన్య ప్రజలకు పోలీస్ అధికారులు న్యాయం ఎలా అందిస్తారు అని, ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పై అనుమానం రాకముందే వెంటనే దుండగులను, పట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

### సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా

### గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### హరిదాసు పల్లి గ్రామ సర్పంచ్ చిగుర్ల పల్లి శ్రీకాంత్ గౌడ్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** హరిదాసు పల్లి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హరిదాసు పల్లి నూతన సర్పంచ్ చిగుర్ల పల్లి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.శనివారం ధరూర్ మండల పరిధిలోగల హరిదాసు పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన చిగుర్ల పల్లి శ్రీకాంత్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. నా గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు నేను అందుబాటులో ఉంటానని చెప్పారు. గ్రామంలో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు . సిసి రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజ్ పనులు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లు వేయిస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

# సర్పంచ్ నీ సన్మానించిన ఇంద్ర నగర్ గ్రామస్తులు





**అక్షర విజేత బజార్ హత్నూర్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని మోర్కండి గ్రామపంచాయతీ నూతన ఎనికైనా సర్పంచ్ తొడసం నాందేవ్ నీ ఇంద్ర నగర్ గ్రామంలో, గులాబ్ తండా ఉప సర్పంచ్ రాథోడ్ జ్ఞాన్ దేవ్, మరియు గ్రామ పెద్దలు, మహిళలు, మర్యాద పూర్వకంగా కలిసి, శాలువా తో ఘనంగా సర్పంచ్ నీ సన్మానించడం జరిగింది. మిఠాయిలు తినిపించి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, మహిళలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సాయి హై స్కూల్ లో ఘనంగా సైన్స్ ఫెయిర్...



వివిధ రకాల ప్రతిమలు నిర్వహించిన విద్యార్థులు..





**అమీన్ పూర్ అక్షర విజేత :** అమీన్ పూర్ మండల పరిధిలోని సాయి హై స్కూల్లో శనివారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ. వివిధ తరగతుల విద్యార్థులు పాల్గొన్న విజ్ఞాన ప్రదర్శన, విద్యార్థులు స్వయంగా రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి, తల్లిదండ్రులు స్థానికులు భారీగా హాజరయ్యారు. ఉపాధ్యాయుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు పొందిన విద్యార్థులు. రమేష్ బాబు మాట్లాడుతూ... భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించి ప్రయోజకులు కావాలని ఆయన అన్నారు. ఇలా రకరకాల ప్రతిమలు నిర్వహించిన సాయి హై స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అవినీతి విషవృక్షం

### తెలంగాణ లోను ఆ పార్టీని

### కూకటి వేళ్లతో పెకిలించి వేస్తాం!

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్





**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** డబుల్ ఇంజిన్ సర్కార్ ను ఏర్పాటు చేస్తాం వాజ్ పేయి కల కాంగ్రెస్ ముక్త్ భారత్ ను నెరవేరుస్తున్న నేత మోదీ. అవినీతి కాంగ్రెస్ విషవృక్షాన్ని సముద్రంలో విసిరేసిన ఏపీకి హ్యాట్సాఫ్. డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీకి కలిగే ప్రయోజనాలు ఎన్నో ఏపీ అభివృద్ధికి చూశాక తెలంగాణ ప్రజల్లో ఆలోచన మొదలైంది బీజేపీవైపు ప్రజలు చూస్తున్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు వైజాగ్ కు వస్తే బీపీ, షుగర్ ఎగిరిపోతాయ్. సముద్రమంతా విశాల హృదయం వైజాగ్ వాసుల సొంతం ప్రేమకు తీరం, పోరాటానికి పునాది వైజాగ్ అందాలకే కాదు పోరాటాలకు విశాఖ ప్రసిద్ధి. విలువలతో రాజకీయాలు చేయవచ్చని చూపించిన మహా నేత వాజ్ పేయి. ఈ దేశం వెలకట్టలేని అమూల్యమైన భారత రత్నం అటల్. పదవికి గౌరవం తెచ్చిన వ్యక్తి కాదు పదవికే గౌరవం నేర్పిన వ్యక్తి వాజ్ పేయి. రాజకీయాల్లో గొప్పతనమంటే ఎన్నిసార్లు గెలిచామన్నది కాదు,ఎంత మంది హృదయాలు గెలిచామన్నదే అని నిరూపించిన మహానేత అటల్ జీ. డొక్కు స్కూటర్ పై దేశమంతా తిరిగి భారతీయ జనతా పార్టీని విస్తరించేలా చేసిన ఘనత వాజ్ పేయిదే. ప్రత్యర్థి పార్టీలు సైతం తలవంచి గౌరవించే మహోన్నతుడు వాజ్ పేయి ఓడినా దేశ ప్రజల హ్రుదయాలను గెలిచిన మహా నేత వాజ్ పేయి వాజ్ పేయి ఆశయాలను అమలు చేస్తున్న నాయకుడు మోదీ. దేశాన్ని ఆర్థిక ప్రగతిలో 4వ స్థానానికి చేర్చని నేత మోదీ అటల్ మోదీ సుపరిపాలన యాత్ర భేష్. ప్రతి జిల్లాలో అటల్ జీ విగ్రహాలను ఏర్పాటు చేయడం గ్రేట్. నేను, సత్య ఢిల్లీలో చెప్పులు అరిగేలా తిరిగాం తెలంగాణలో బీజేపీ అధికారంలో వస్తే రాష్ట్రమంతటా అటల్ జీ విగ్రహాలను ఏర్పాటు చేస్తాం. వైజాగ్ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్: తెలంగాణలో ఆంధ్రా అల్లూరి సీతారామరాజు లాంటి వ్యక్తి బండి సంజయ్: విష?వర్ధన్ రాజు. బండి సంజయ్ ఓ ఫైర్ బ్రాండ్. మాకు చాలా ఇష్టమైన నాయకుడు గంటా శ్రీనివాసరావు తెలంగాణ పెను సంచలనం బండి సంజయ్ సత్యకుమార్ యాదవ్. బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికిన వైజాగ్ ప్రజలు, బీజేపీ కార్యకర్తలు గంట నివాసంలో అల్పాహార విందుకు హాజరైన బండి సంజయ్. బండి సంజయ్ చేతుల మీదుగా సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ. వైజాగ్ భీమిలీ రోడ్డులోని 'శ్రీ మొగ దారమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి. అవినీతి కాంగ్రెస్ అనే విష వ్రుక్షాన్ని ఈ దేశం నుండి పూర్తిగా పెకలించి వేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అన్నారు. తెలంగాణలో అవినీతి, అక్రమాలతో నిండిపోయిన కాంగ్రెస్ సర్కార్ ను కూకటి వేళ్లతో పెకిలించి వేసి డబుల్ ఇంజిన్ సర్కార్ ను ఏర్పాటు చేసేదాకా విశ్రమించేది లేదని చెప్పారు. అవినీతి కాంగ్రెస్ ను సముద్రంలో విసిరేసిన ఏపీ ప్రజలకు హ్యాట్సాఫ్ అని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీకి కలిగే ప్రయోజనాలను కళ్లారా చూస్తున్నామని, ఏపీ అభివ్రుద్ధిని చూశాక తెలంగాణ ప్రజల్లో ఆలోచన మొదలైందని చెప్పారు. తెలంగాణలోనూ బీజేపీవైపు ప్రజలు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. మోదీ ప్రధాని కావాలని తపించిన ఏపీ సీఎం చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడుని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఏపీ, తెలంగాణ అభివ్రుద్ధికి మోదీ సర్కార్ సంపూర? సహకారం అందిస్తుందని తెలిపారు. అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగరంలోని పార్క్ హోటల్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గంట శ్రీనివాసరావు, ఏపీ అసెంబ్లీ బీజేపీ ఫ్లోర్ లీడర్ విష?వర్ధన్ రాజు, ప్రభుత్వ విప్ కన్నబాబు, వెలగపూడి రామక్రిష?బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ దేశానికి వాజ్ పేయి అందించిన సేవలను గుర్తు చేస్తూ బండి సంజయ్ చేసిన భావోద్వేగ ప్రసంగంలోని ముఖ్యాంశాలు: నేనెప్పుడు వైజాగ్ వచ్చినా నా గుండె ఉప్పొంగిపోతోంది. ఏదో తెలియని అనుభూతి. విశాఖ అంటే సముద్రమే కాదు ప్రేమకు తీరం, పోరాటానికి పునాది. కేవలం ఒక నగరం కాదు%ొా% సముద్రమంతా విశాలమైన హృదయాలున్న నగరం. ఈ నేల కేవలం అందానికి మాత్రమే కాదు. పోరాటాలకు కూడా ప్రసిద్ధి. స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి నేటి ఉపాధి పోరాటాల వరకూ ఉత్తరాంధ్ర ప్రజల పాత్రను మరువలేం. అవసరమైతే సముద్రంలా ఉప్పొంగుతారు. కష్టాల కడలి తుఫాన్లు చూశారు..నష్టాలు చూశారు అవకాశాలు ఆలస్యమైనా ఎదురు చూశారు. అయినా ఇక్కడి ప్రజల ముఖంలో చిరునవ్వు తగ్గలేదు. ఎందుకంటే ఉత్తరాంధ్ర ప్రజలు నిరాశలో కాదు,నమ్మకంతో జీవిస్తారు. అందుకే విశాఖ దేశానికి గర్వకారణమైంది.. నేవీకి బలం పరిశ్రమలకు ద్వారం. విద్యకు కేంద్రం సంస్కృతికి నిలయం విశాఖ ఎదిగితే ఉత్తరాంధ్ర మాత్రమే కాదు ఈ దేశమే ఎదుగుతుంది. అందుకే నేను గర్వంగా చెబుతున్నాను. విశాఖపట్నం సముద్రం కాదు. భావోద్వేగాల అల. ఉత్తరాంధ్ర ప్రజలు. మధ్య నిలబడి మాట్లాడే అవకాశం నాకు దక్కిన అదృష్టం. మీ ప్రేమకు మీ ఆప్యాయతకు. మీ పోరాట పటిమకు నా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. జై జై విశాఖ. ఉత్తరాంధ్ర. మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి లాంటి మహానేత విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం నాకు దక్కడం నా అదృష్టం. వాజ్ పేయి కేవలం ఒక మాజీ ప్రధాని మాత్రమే కాదు. విలువలతో రాజకీయాలు చేయవచ్చని చూపించిన మహా నాయకుడు. ఈ దేశం వెలకట్టలేని అమూల్యమైన భారత రత్నం రాజకీయాల్లో సంస్కృతికి గుర్తు. విలువలతో కూడిన రాజకీయాలకు గుర్తు. అటల్ బిహారీ వాజ్‌పేయి అంటే పదవికి గౌరవం తెచ్చిన వ్యక్తి కాదు, పదవికే గౌరవం నేర్పిన వ్యక్తి. రాజకీయాల్లో గొప్పతనం అంటే ఏమిటి? గొప్పతనం అంటే ఎన్నిసార్లు గెలిచామన్నది కాదు. ఎంత మంది హృదయాలు గెలిచామన్నదే. ఎక్కడో మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్‌లో ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన వాజ్ పేయి జీవితం కన్నీళ్లతో మొదలైంది. అటల్ బిహారీ వాజ్‌పేయి పుట్టినప్పుడు ఎవరూ ఊహించలేదు. ఈ సాధారణ బాలుడు. ఒక రోజు దేశాన్ని నడిపిస్తాడని. దానికి కారణం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు జీవితాన్ని దేశం కోసం, ధర్మం కోసం అర్పించమని నేర్పిన ఒక తపస్సు స్థలం. డొక్కు స్కూటర్ పై దేశమంతా తిరిగి భారతీయ జనతా పార్టీని విస్తరించేలా చేసింది. 2 సీట్ల నుండి వరుసగా 3 సార్లు ప్రధాని పదవి చేపట్టేలా చేసింది. వాజ్ పేయి గారు తన పార్టీ నాయకులకే కాదు. ప్రత్యర్థి పార్టీల నాయకులు కూడా నమ్మకం కలిగించిన మహా నాయకుడు. భారత్ తరఫున ఐక్యరాజ్యసమితిలో మాట్లాడే బాధ్యతను అప్పగిస్తే భారత ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి వినిపించేలా ఆయన చేసిన ప్రసంగంతో అందరినీ ముగ్దులను చేసింది. వాజ్‌పేయి మాట్లాడితే సభ నిశ్శబ్దంగా మారేది. వాజ్‌పేయి మాట్లాడితే వినాల్సిందే నని కరడుగట్టిన కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వాళ్లు అనే వాళ్లు ఇదే ఆయన గొప్పతనం వాజ్‌పేయి చాలా సాఫ్ట్ అంటే పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి దేశం కోసం అవసరమైతే కఠిన నిర?యం ఎలా తీసుకోవాలో చేతల్లో చూపించారు. పోఖ్రాన్ అణు పరీక్షలు ఆయన ధైర్యానికి సమయసూర్తికి నిదర్శనం. ఆనాడు అంతర్జాతీయ ఒత్తిడి ఉన్నా వెనక్కి తగ్గలేదు. అగ్రరాజ్యాలు ఆర్థిక ఆంక్షలు పడతాయని తెలిసినా అణు పరీక్షలు ఆపలేదు. విమర్శలు వెల్లువెత్తుతాయని తెలిసినా తగ్గలేదు. సమయసూర్తితో దేశానికి దారి చూపించారు. దటీజ్ వాజ్ పేయి. దేశంపై దాడి జరిగితే కార్గిల్ యుద్ధంతో పాకిస్తాన్ వెన్ను వెరిచి భారత్ శక్తిని ప్రపంచానికి చాటిన శాంతి కాముడినే కాదు దేశం కోసం దేనికైనా సిద్ధం అంటూ చాటిచెప్పిన నాయకుడు వాజ్ పేయిపండిట్ దీన్ దయాళ్ ఆలోచనలను, సిద్ధాంతాలను అట్టడుగునున్న పేదవాడికి సంక్షేమ ఫలాలను అందించాలనే ఆశయంతో భారతీయ జనతా పార్టీని స్థాపించి 2 సీట్ల నుండి అధికారంలోకి తీసుకొచ్చిన మహనీయుడు వాజ్ పేయి మూడు సార్లు ప్రధానమంత్రిగా కొనసాగి దేశానికి ఎనలేని సేవలందించారు. ముఖ్యంగా రవాణా, టెలి కమ్యూనికేషన్ రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారు. గ్రామీణ సడక్ యోజనతో దేశంలోని అన్ని మారుమూల గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత వాజ్ పేయి దే. స్వర? చతురుజీ పేరుతో 4 లేన్లు, 6 లేన్ల జాతీయ రహదారులను ఏర్పాటు చేసి ప్రజలకు రవాణా మార్గాలను సులభతరం చేసిన దూరద్రుష్టి కలిగిన నాయకుడు. ఇవే కాదు,ఎయిర్, రైలు కనెక్టవిటీ విషయంలోనూ వాజ్ పేయి ఎంతో ముందున్నారు. వాజ్ పేయి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దేశ ప్రజల మదిని దోచుకున్న వెలకట్టలేని భారతరత్నం.

**వాజ్ పేయి బాటలో మోదీ**

వాజ్ పేయి ఆలోచనలకు అనుగుణంగా ఆయన బాటలో నడుస్తూ నేడు భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దుతున్న నాయకుడు నరేంద్రమోదీ. ఆనాడు వాజ్ పేయి హయాంలో వీరోచిత కార్గిల్ పోరాటం చేస్తే ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకుపోయి టెర్రరిస్టు స్థావాలను ధ్వంసం చేసి భారతీయుల సత్తాను చాటారు. వాజ్ పేయి బాటలో నడుస్తూ బ్యాంకులంటే ఏమిటో కూడా తెలియని పేదలకు రూపాయ కూడా బ్యాలెన్స్ ఉండాల్సిన పనిలేకుండా జీరో బ్యాలెన్స్ తో బ్యాంకు అకౌంట్లను తెరిపించిన గొప్ప నాయకుడు మోదీ. గ్యాస్ సబ్సిడీ, రైతు బంధు, కిసాన్ సమ్మాన్ నిధి, పెన్షన్లు సహా అనేక నగదు బదిలీ పథకాలన్నీ దళారుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి పడుతున్నాయంటే అది మోదీ చలువే. దేశవ్యాప్తంగా 30 కోట్లు టాయిలెట్లు కట్టించి ఆడబిడ్డల ఆత్మ గౌరవాన్ని కాపాడిన నాయకుడు మోదీ.

# సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

### 294 ఓట్ల మెజారిటీ తో గెలుపు

### ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తా

### గంగ్యాడ గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేశం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న గంగ్యాడ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు అని గంగ్యాడ గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేశం అన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. శనివారం నవాబ్ పేట్ మండల పరిధిలో గల గంగ్యాడ గ్రామ సర్పంచ్ దోసాడ మల్లేశం మీడియా తో మాట్లాడారు. 294 ఓట్ల మెజారిటీ అందించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరితో సమన్వయం చేసుకుంటూ వెళ్తానని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు చెప్పిన విధంగా గ్రామంలో అండర్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తానని చెప్పారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. పొలాలకు పెళ్లెందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

### పెద్దరాజమూరు పాఠశాలల్లో పోషణ ఆహారోత్సవం

### టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే శంకర్





**అక్షర విజేత దేవరకద్ర : –** పౌష్టికి ఆహారంతోనే మంచి ఆరోగ్యం పెంపొందుతుందని టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల అధ్యక్షులు కే శంకర్ అన్నారు. జిల్లా విద్యాధికారి రవీందర్ ఆదేశానుసారం శనివారం దేవరకద్ర మండల పరిధిలోని యుపిఎస్ పెద్ద రాజమూరు పాఠశాలలో పేటీఎం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫుడ్ ఫెస్టివల్ , పోషణ ఆహారోత్సవం కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం డి. కవిత తెలిపారు. స్థానికంగా అందుబాటులో ఉంటే పౌష్టిక ఆహారాన్ని ప్రోత్సహించడమే పోషణ ఆహారోత్సవ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు తయారు చేసినటువంటి వివిధ రకాల వంటకాలను తరగతిలో దాదాపు 20 రకాల వంటకాలు స్వీట్లు ,డ్రైఫ్రూట్స్ , కూరగాయలు ,పండ్లను, తయారుచేసి వంటకాలను ప్రదర్శించారు. పౌష్టికాహారాన్ని, పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని తయారు చేయు విధానం, ఉపయోగించిన పదార్థాలను వివరించారు. పౌష్టిగాఆహారం విలువలను విద్యార్థులకు తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలియజేశారు. ఆరోగ్యంమే మహాభాగ్యం అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంతో పాటు చదువుపై మంచి ప్రభావం కలుగుతుందన్నారు.ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం డి .కవిత, ఉపాధ్యాయులు కే, శంకర్ కే లో వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

# జనవరి లో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని విజయవంతం చేయాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్






**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత ఫోర్స్ వాలంటీర్స్ బృందాలను ఏర్పాటు చేయాలి నెలాఖరులోపు జిల్లా కలెక్టర్ ల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించాలి. ప్రతి జిల్లాలో రవాణా శాఖ, ఆర్టీసీ, పోలీస్, ట్రాఫిక్,విద్యా శాఖ, వెల్ఫేర్ అధికారులు సమన్వయం చేసుకొని రోడ్ సేఫ్టీ కార్యక్రమాలు నిర్వహించాలి రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు,డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ లో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కె. రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సంవత్సరం తెలంగాణ లో 25,934 రోడ్డు ప్రమాదాలు జరగగా,7949 మరణాలు జరిగాయని ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి రాష్ డ్రైవింగ్, డ్రైవర్ నిరక్ష్యం వల్లే జరిగినట్లు గుర్తించామని ప్రమాదాలను నివారించడానికి రోడ్డు నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ రోడ్డు నిబంధనలపై ప్రజలకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల పై అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రోడ్డు సేఫ్టీ పై ప్రతి జిల్లాలో ఏర్పడిన రోడ్ సేఫ్టీ కమిటీ లు ఈ నెలాఖరులోపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. దీనిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఆర్ అండ్ బి అధికారి కన్వీనర్ గా ఉంటారు. ఇందులో రవాణా శాఖ,ఆర్టీసీ,విద్యా శాఖ అధికారులు,పోలీస్, ట్రాఫిక్, ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో రోడ్ భద్రతా ఫోర్స్ వాలంటీర్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని గ్రామాల్లో, పాఠశాలల్లో అధికారులతో కలిసి ఈ టీం అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ బృందాలకు జనవరి 26 న ప్రశంస పత్రాలతో సత్కరించారు. పాఠశాలల్లో రోడ్డు నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ లు చొరవ తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ సహకారంతో విద్యార్థులకు ట్రాఫిక్ అవేర్నెస్ పై పాఠ్యాంశాలు చేర్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. స్క్రాపింగ్ పాలసీ ద్వారా ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు జాతీయ రహదారుల పైనే అధికంగా అవుతుండడంతో రాత్రి వేళ వాహనాల పార్కింగ్, వాహనాల బ్రేక్ డౌన్ సమయంలో రేడియం రిఫ్లెక్టర్లు ఉండేలా చూసుకోవాలని, వాహనదారుల్లో క్రమశిక్షణ పెంచడానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారుల్లో ప్రధాన నగరాల్లో ఎన్ఫోర్స్మెంట్ చేసి నిబంధాలను ఉల్లగించే వారికి చలానా లు, వాహనదారులు హెల్మెట్ లు ధరించేలా చేయడం,సీటు బెల్ట్ పెట్టుకునే విధంగా చేయడం, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చు, రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ లో చికిత్స అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యాష్లెస్ ట్రీట్మెంట్ సమర్థవంతంగా అమలు చేస్తుంది దీని ద్వారా బాధితుడికి ఏడు రోజుల్లో లక్షా 50 వేల వరకు ఉచితంగా అందజేయబడును. రోడ్డు ప్రమాద బాధితులను తక్షణ సహాయం అందించిన వాహనదారులను ప్రోత్సహించడానికి రహవీర్ గుడ్ సమర్థన్ స్కీమ్ ద్వారా 25 వేల్ క్యాష్ అవార్డు తో అందించే పథకం రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025 లో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేయటం ద్వారా జాతీయ రహదారి మంత్రి నితిన్ గడ్కరీ చేత అభినందనలు పోదామని చెప్పారు. 2026 జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసోత్సవాలు హెల్మెట్ బైక్ ర్యాలీలు, వాక్ థన్ పరుగులు, రంగోలి ముగ్గుల పోటీలు, రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు,ఆరోగ్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు,మోటార్ సైకిల్ చిన్న హెల్మెట్ స్టిక్కర్ అతికించడం ద్వారా అవగాహన కల్పించడం,కారు విండ్ స్క్రీన్‌కు చిన్న సీట్ బెల్ట్‌ను అతికించడం ద్వారా అవగాహన కల్పించడం,అన్ని పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు-సమావేశాలు, వ్యాస రచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, రోడ్లపై ఎన్ సిసి బృందాల ద్వారా అవగాహన, ఆడియో విజువల్ మార్గాల ద్వారా అవగాహన,స్థానిక రేడియో మరియు సిటి కేబుల్స్‌లో రోడ్డు భద్రత చర్చలు,సినిమా థియేటర్లలో అవగాహన స్లైడ్‌లు మరియు వీడియోలు,హోర్డింగ్‌ల ద్వారా అవగాహన,కళాకారుల బృందాల చేత అవగాహన ఆర్టీసీ బస్సు కండక్టర్ల ద్వారా కరపత్రాల పంపిణీ, బస్టాండ్లలో హోర్డింగ్‌లు, డిస్ప్లేలు మరియు అనౌన్సర్‌ల ద్వారా అవగాహన ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు. అధిక-ప్రమాదకర కారిడార్లు,బ్లాక్ స్పాట్ లని గుర్తించి వాటిని తొలగించాలి. అవసరమైన చోట ప్రధానంగా రోడ్డు కూడళ్లలో సంకేతాలను ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రత మాసోత్సవం కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ లు,ఐపీఎస్ లు, ఆర్టీఏ మెంబర్లు,నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లు వార్డు మెంబర్లు అవగాహన కార్యక్రమంలో పాల్గొనేలా రవాణా శాఖ,పోలీస్,ఆర్టీసీ,ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చీఫ్ సెక్రెటరీ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి కింది స్థాయి నుండి రాజధాని వరకు విస్తృత అవగాహన ద్వారానే మరణాల రేటు తగ్గించవచ్చని సూచించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఓవర్ లోడ్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఇటీవల ప్రమాదాలకు ప్రమాద కారణం ఓవర్ లోడ్ వల్లే అని సూచించారు. ప్రజల ఆస్తి ప్రాణ నష్టాలను కాపాడే బాధ్యత మన అందరి పై ఉందని జిల్లా కలెక్టర్ లు రోడ్ సేఫ్టీ కమిటీ లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రవాణా శాఖ ఏర్పాటు చేసే కార్యాచరణలో పాల్గొనాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, జిల్లా కలెక్టర్ లు,అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మహేష్ భగవత్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి,ఎంజేపి సెక్రటరీ సైదులు ,నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు,వివిధ సంక్షేమ శాఖ అధికారులు,రవాణా శాఖ అధికారులు,పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బి, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# టెస్కో చేనేత వస్త్రంల ఎగ్జిబిషన్ సేల్స్ స్టాల్ ను ప్రారంభించిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు











**అక్షర విజేత ఖమ్మం:** తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ (ప్రభుత్వ రంగ సంస్థ) వారిచే ఈరోజు టిఎన్జీవోస్ భవన్, వీడిఓస్ కాలనీ నందు చేనేత వస్త్రాల ఎగ్జిబిషన్ స్టాల్ ను టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన టెస్కో చేనేత కార్మికులకు తోడ్పాటుగా అత్యంత నాణ్యతతో కూడిన చేనేత వస్త్రముల అన్ని రకాల వస్త్రాలపై 30% నుండి 40% తగ్గింపు అవకాశం కల్పించారని, ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు ఉపయోగించుకోవాలని గుంటుపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్ సహాయ కార్యదర్శి భూస చంద్రశేఖర్,తాళ్లూరి శ్రీకాంత్, ఆయుష్ ప్రకాష్,ఐ.ఎన్.టి.సి రాష్ట్ర నాయకురాలు పద్మ, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు భవాని మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత మనందరి పై ఉంది







## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పజల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శనివారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రతలపై సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అధికారులు బాధ్యత తో పాటు మానవతా దృక్పథంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ బాధ్యతలలో సంతృప్తిని కలిగించే విధంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు సంబంధించిన పనులను చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ రహదారులపై ఉన్నటువంటి గుంతలను పూడ్చి వేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జాతీయ రహదారులకు గల అనుసంధాన రోడ్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారిని కలెక్టర్ ఆదేశించారు.మలుపులు ఉన్న రోడ్లను గుర్తించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల జంక్షన్లలో సోలార్ వీధిలైట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.పాఠశాల కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాద్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు.ఆర్టీసీ డ్రైవర్లకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టి వైద్య సేవలు అందించాలని డిపో మేనేజర్ కు కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులలో రక్తము నిలువలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు.మోతాదుకు మించి రవాణా చేపడుతున్న వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు.అక్రమంగా మైనింగ్ చేస్తున్న వాహనాలపై దృష్టి సారించాలని, అదేవిధంగా రవాణ, మైనింగ్ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని

## ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహించడం మరియు అడ్వాన్స్ టెక్నాలజీ పరిశీలన కోసం నాబార్డు వారి ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు జిల్లాలోని జిల్లా సమాఖ్య, మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మొత్తం 25 మందిని మహారాష్ట్ర రాష్ట్రంలోనీ నాసిక్ లో గల సయ్యాద్రి ఫామ్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 3 రోజుల టూరు తో పర్యటించనున్న బృందం వాహనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులకు ఇదొక సువర్ణ అవకాశం అని నాసిక్ లో గల సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ వారు రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎలా విజయం సాధించారో ఈ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్నీ క్షుప్తంగా నేర్చుకోవాలని తెలిపారు. ఆర్థికంగా ఎదగడం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎల్డీఎం హరిబాబు, అదనపు డిఆర్డిఓ సుధీర్ బాబు, డిపిఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

## లింగంపల్లి సర్పంచుగా వడ్ల శోభ పరమేశ్వర్ విజయం

## 130 ఓట్ల మెజారిటీతో గెలుపు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని లింగంపల్లి నూతన సర్పంచ్ వడ్ల శోభ పరమేశ్వర్ అన్నారు. 130 ఓట్ల మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలందరికీ సదా రుణపడి ఉంటానని ఆమె స్పష్టం చేశారు. శనివారం నవాబుపేట మండల పరిధిలోగల లింగంపల్లి నూతన సర్పంచ్ మీడియో తో మాట్లాడారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలు ఫార్మేషన్ రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలను భాగస్వామ్యం ఉండాలని ఆమె ఆకాంక్షించారు. నన్ను సర్పంచుగా గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు,శ్రేయోభిలాషులకు పేరుపేరున ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# మరిపెడ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## మరిపెడ మండల కేంద్రంలో నిర్మించనున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భూమి పూజ

## ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్



అక్షర విజేత మరిపెడ : మరిపెడ మండల కేంద్రంలో నిర్మించనున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆసుపత్రి ద్వారా మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ 28 వ వార్డు కి చెందిన చిన్న (లేట) ప్రియాంక దంపుతుల కుమార్తె ఓణిల అలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారిని నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని దీవించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, ముస్తఫ, శ్రవణ్, భద్ర చారీ తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిని స్టార్స్ స్కూల్ లో మ్యాథ్స్ ఎక్సపో








**అక్షర విజేత ఖమ్మం:** ఖమ్మం సహకార నగర్ లో గల బ్రెయినీ స్టార్స్ స్కూల్ లో గణిత ఎక్స్పో ను 53 డివిజన్ కార్పొరేటర్ శ్రీ విద్య ప్రారంభించారు గొప్ప గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరంనుజన్ జయంతి సందర్భంగా మ్యాథ్స్ ఎక్సపో్ప నిర్వహించటం జరిగిందని కరస్పాండెంట్ జైనుల్ పాషా అన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, ప్రతిభ ఇటువంటి ఎక్స్పో లు దోహద పడతాయి అని అన్నారు విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయి అన్నారు విద్యార్థులకు చదువుతోపాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన వారిలో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీవిద్య ను స్కూల్ కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో స్కూలు ఉపాధ్యాయులు శైలజ, సునీత, నీలిమ, మాధవి, ప్రశాంతి, నాగమణి, నగీన, రజని, ఉజ్మా విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మహిళా మహాసభలో వికాస పిల్లలకు జన్మదిన వేడుకలు



**అక్షర విజేత మరిపెడ:** మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన మహిళా మహాసభ కార్యక్రమంలో వికాస పిల్లలకు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల ఆనందార్థం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ, వికాస పిల్లల సంక్షేమం కోసం సమాజం మరింత బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు అవసరమైన సహకారం అందించేందుకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేసీఆర్ ఎలా ఉన్నారు బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న

ప్రధానిజి



**అక్షర విజేత, న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లో ప్రధానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీలు సిరిసిల్ల–కోరుట్ల జాతీయ రహదారి విస్తరణపై వినతిపత్రం. ప్రధాని ఆసక్తిపై రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆరోగ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ఆరా తీశారు. తనను కలిసిన బీఆర్ఎస్ ఎంపీలతో కేసీఆర్ ఎలా ఉన్నారు, ఆరోగ్యం ఎలా ఉంది? జాగ్రత్తగా చూసుకోమని చెప్పండి. ఈ మాట నేను ప్రత్యేకంగా చెప్పానని ఆయనకు తెలియజేయండి అని మోదీ సూచించారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి–365బిని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే కేంద్రం దృష్టికి తెచ్చారని, గతంలో కేంద్ర మంత్రి ఒకరు హామీ ఇచ్చారని ప్రధానికి గుర్తుచేశారు. ఈ రహదారి విస్తరణతో వేములవాడ క్షేత్రానికి ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతుందని వివరించారు. ఈ క్రమంలో మిడ్ మానేరుపై ధవళేశ్వరం తరహాలో రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నిర్మించాలని, మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు పనుల్లో సహకరించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నీ విన్న తర్వాత ప్రధాని మోదీ.. కేసీఆర్ బాగోగుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.

# నూతన సర్పంచులను సన్మానించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్ర నాయక్



**అక్షర విజేత మరిపెడ:** గ్రామీణ పాలనలో కీలక బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధికి సర్పంచుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేయడంలో సర్పంచులు ముందుండాలని సూచించారు. తెలంగాణలో జరిగిన స్థానిక సంస్థ ఎన్నికలలో డోర్నకల్ నియోజకవర్గం 73 శాతం పంచాయితీలు గెలిచి రాష్ట్రంలో 25వ స్థానంలో నిలిచిందని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గం లో 185 పంచాయతీలలో 135 పంచాయతీలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గెలిపించామని తెలిపారు. అనంతరం నూతన సర్పంచులకు, సర్పంచ్ ల గెలుపునకు కృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, నూతన వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొమ్మారం సర్పంచ్ గా మట్టల రమేష్





**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా మట్టల రమేష్ 48 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడం జరిగింది. గెలుపొందిన మట్టల రమేష్ సర్పంచి నీ తన స్నేహితులు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. మట్టల రమేష్ మాట్లాడుతూ బొమ్మారం సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలియజేశారు. అంతేకాకుండా గ్రామపంచాయతీకి అవసరమైన సిసి రోడ్లు , అండర్ డ్రైనేజ్, వీధి దీపాలు మరియు అన్ని రకమైన పనులను పూర్తి చేస్తానని తెలియజేయడం జరిగింది. వార్డు సభ్యులుగా మొదటి వార్డు అభ్యర్థిగా మట్టల మల్లేష్, రెండోవాడు అభ్యర్థిగా మట్టల మమత, మూడోవాడ అభ్యర్థిగా చిన్న మట్టెల మల్లేష్, నాల్గవ వార్డు ఉప సర్పంచ్ గా కుమ్మరి లక్ష్మి, ఐదవ వార్డు కంపె స్వరూప, ఆరవ వార్డు కంపే శ్యామల, ఏడవ వార్డు బుల్లబోయిన ప్రవీణ్, ఎనిమిదవ వార్డు మట్టల సాయికిరణ్ గా గెలుపొందారు.

# పంచాయతీ ఎన్నికల్లో టిడిపి విజేతలకు ఘన సన్మానం









**అక్షర విజేత ఖమ్మం:–** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ తరఫున నిలిచి గెలిచిన అభ్యర్థులను ఆహ్వానించి సన్మాన కార్యక్రమం ఖమ్మం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు బక్కని నరసింహులు హాజరై విజేతులకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయమని రాష్ట్ర పార్టీ నిర్ణయించక పోయినప్పటికీ స్వతహాగా నిలబడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 సర్పంచులు అనేక వార్డు మెంబర్లు ఉప సర్పంచులు గెలుచుకొని ఘన విజయం సాధించిన టిడిపి నాయకులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో కూడా పోటీ చేసి విజయ దుందుభి మోగించాలని పార్టీ పూర్వ వైభవాన్ని చూడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు నాయకులు కాసా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, గుత్తా సీతయ్య, వనమా వాసు, చెరుకూరి చలపతిరావు, కాట్రం స్వామి, చేకూరి శేఖర్ బాబు, మల్లెపాటి అప్పారావు, రాజ రాజేశ్వరి జిల్లా, మండల, గ్రామ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యత











**రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి.**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్.**

**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు–2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి.**

**అక్షర విజేత ఖమ్మం:** రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు–2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని అన్నారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని మంత్రి తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెలాఖరు లోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని మంత్రి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, హిట్ అండ్ రన్ క్రింద ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా కొరకు జిల్లా నుండి 25 క్లెయిమ్ లు ఆన్లైన్ ద్వారా సమర్పించినట్లు, వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి ఆక్రమణలపై చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో వాహనాల విషయమై, ఫిట్ నెస్ లేని వాహనాలు, ఎంత కాలం నుండి ఉన్నవి, 6 నెలలకు పైగా ఫిట్ నెస్ లేకుండా ఉన్న వాహనాలు, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. డి. రామారావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జంగుబాయి ఉత్సవాలకు జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కమిటీ పెద్దలు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:–** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కోట పరందోలి గ్రామంలోని జంగుబాయి దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న జంగుబాయి ఉత్సవాలకు హాజరుకావాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆహ్వానించారు ఈ సందర్భంగా జంగుబాయి దేవస్థానం నిర్వహణ కమిటీ పెద్దలతో కలిసి జిల్లా ఎస్పీని కలిసిన సుగుణక్క జంగుబాయి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ కార్యక్రమానికి పోలీసు శాఖ సహకారం ఎంతో అవసరమని తెలిపారు ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు జంగుబాయి దేవస్థానం ఉత్సవాలు ఆదివాసీ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని ఈ ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ పాల్గొనడం వల్ల భక్తులకు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తుందని ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జంగు భాయి దేవస్థానం గౌరవ అధ్యక్షులు మరప బాజీరావు దేవస్థానం చైర్మన్ సలాం శ్యామ్ రావు,మరప కోసు పటేల్ మరప ఇస్రు పటేల్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెందుర్ సుధాకర్ సుజాయిత్ ఖాన్ గోగర్ల బాలాజీ పలువురు ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు

# మూడేళ్లుగా స్వచ్ఛందంగా గ్రామానికి సేవలు







**సేవలను గుర్తించిన వెంకటాయపల్లి గ్రామ ప్రజలు**

**యువ నాయకత్వానికి ఘన విజయం**

**గ్రామ ప్రజలకు సేవ చేస్తాను**

**గెలిచిన వెంటనే మొదటగా గ్రామానికి రోడ్డు చేపడతా**

**ఖర్చు పెట్టెను అంటూ ఎన్నికల బరిలో దిగిన**

**సక్కరి రామాంజనేయులుకు 503 ఓట్ల మెజార్టీతో సర్పంచ్**

**సర్పంచ్‌గా సక్కరి రామాంజనేయులు, ఉప సర్పంచ్‌గా పిందేరి మోహన్ ఘన విజయం.**

**అక్షర విజేత దేవరకద్ర : –** గత మూడేళ్లుగా సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు తన సొంత ఖర్చులతో కరాటే మాస్టర్ కు తన సొంతంగ జీతం ఇస్తూ కరాటే నేర్పించారు. కరాటే నేర్చుకోవడంతో చిన్నారులకు ఆత్మస్థైర్యం పరిపుష్టత నేర్పిస్తూనే ఆత్మరక్షణకు సంబంధించిన నైపుణ్యతల నేర్పి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలలో చిన్నారులు రాణించారు. ఇందుకు ఒక్క పైసా కూడా చిన్నారుల తల్లిదండ్రులను ఆశించకుండా చేయడం ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తిస్థాయిలో గ్రామంలో సేవలందిస్తూనే ఉంటానని చెప్పడం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా వెంకటాయపల్లి గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేసి ఏ ఒక్క రూపాయి వృధా ఖర్చు పెట్టాను గ్రామానికి సేవ చేస్తానని యువకుడు సక్కరి రామాంజనేయులు ప్రజలకు హామీ ఇచ్చి పోటీలో నిలిచారు. 503 ఓట్ల మెజార్టీతో గ్రామస్తులు యువకుడు రామాంజనేయులు పట్టణం కట్టారు. ఉప సర్పంచ్ యువకుడే కావడంతో గ్రామంలో యువ రక్తానికి ప్రాధాన్యత ఇవ్వడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. సక్కరి రామాంజనేయులు సరైన యువ నాయకుడు గా అభివర్ణిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం ముందుండి పనిచేసే వ్యక్తిని గెలిపించుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, యువతకు, మహిళలకు, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై స్పష్టమైన హామీలతో ప్రచారం నిర్వహించిన సక్కరి రామాంజనేయులు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అలాగే ఉప సర్పంచ్‌గా విజయం సాధించిన పిందరి మోహన్ కూడా గ్రామ సమస్యలపై చురుకైన యువకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఈ విజయం వెనుక గ్రామ యువత కీలక పాత్ర పోషించిందని స్థానికులు తెలిపారు. యువత ఐక్యంగా కృషి చేయడం వల్లే సరైన నాయకత్వం గ్రమానికి దక్కిందని యూత్ మెంబర్లు పేర్కొన్నారు. ఇకపై గ్రామ అభివృద్ధిలో యువ నాయకత్వం కీలకంగా మారుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ సక్కరి రామాంజనేయులు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి గ్రామస్తుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ పిందరి మోహన్ కూడా సర్పంచ్‌తో కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

**గ్రామ ప్రజలకు ఇచ్చిన తొలి హామీ**

సర్పంచ్ ఎన్నికైన మొదటి తొలి హామీనీ నెరవేర్చుతూ దేవరకద్ర నుంచి వెంకటాయపల్లి వరకు రోడ్డు ప్యాచ్ మరమ్మత్తు పనులను గ్రామ సర్పంచ్ చక్కరి రామాంజనేయులు ఎన్నికైన వెంటనే పనులు ప్రారంభించారు. సర్పంచ్ సక్కరి రామాంజనేయులు మాట్లాడుతూ మాట కాదు పనిచేసి చూపించే నాయకత్వ ధోరణిలో ముందుకు సాగుతాను అన్నారు. అభివృద్ధి పనులలో సర్పంచ్ కి భుజం భుజం వేసుకొని బాధ్యతగా సహకరిస్తా ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లడంలో అంకితభావంతో పనిచేస్తాం ఉప సర్పంచ్ పిందరి మోహన్

# "సైబర్ మోసాలకు "బ్రేక్ డబ్బు కాపాడే అత్యవసర హెల్ప్‌లైన్ 1930

### ఏసి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సైబర్ నేరాలు క్షణాల్లో జరిగిపోతున్న ఈ డిజిటల్ కాలంలో, బాధితులకు వెంటనే సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 1930 సైబర్ ఫ్రాడ్ హెల్ప్‌లైన్ ప్రాణరక్షకంగా మారింది. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ మోసాల్లో డబ్బు కోల్పోయిన వ్యక్తులు వెంటనే 1930కు కాల్ చేస్తే, సంబంధిత బ్యాంకులు మరియు సైబర్ సెల్ కలిసి అక్కడికి ఆక్కడే ట్రాన్సాక్షన్‌ను ఫ్రీజ్ చేసి, నష్టాన్ని తగ్గించే అవకాశం పెరుగుతోంది. 1930 హెల్ప్‌లైన్ ఎలా పనిచేస్తుంది? సైబర్ మోసం జరిగిన తర్వాత బాధితుడు తక్షణం 1930కి కాల్ చేస్తే, ఆ కాల్‌ను నేషనల్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీమ్ స్వీకరిస్తుంది.

**వాళ్లు:** బాధితుడి వివరాలు, కోల్పోయిన మొత్తాన్ని నమోదు చేస్తారు. లావాదేవీ జరిగిన బ్యాంక్- యూపీఐ ప్లాట్‌ఫారమ్‌కి అలర్ట్ పంపిస్తారు. పేమెంట్ హోల్డ్ ప్రక్రియను ప్రారంభించి డబ్బు నేరస్తుల ఖాతాలో స్థిరపడకుండా ఆపేస్తారు ఈ వేగవంతమైన ప్రక్రియ వల్ల చాలామంది డబ్బును తిరిగి పొందగలుగుతున్నారు. ఎలాంటి మోసాల్లో 1930 ఉపయోగ పడుతుంది? యూపీఐ-గూగుల్ పే-ఫోన్‌పే మోసాలు, నకిలీ లింక్‌లు, క్యూఆర్ కోడ్ స్కామ్‌లు, బ్యాంక్ ఓటిపి,ఫిషింగ్ మోసాలు ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్ సోషల్ మీడియా ద్వారా డబ్బు అడిగే స్కామ్‌లు, నకిలీ లోన్ యాప్ మోసాలు క్రెడిట్ కార్డు,డెబిట్ కార్డు మోసాలు. డబ్బు బయటకు వెళ్లిన వెంటనే కాల్ చేయడం వల్లే 1930 అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఎందుకు 1930 ముఖ్యమైనది? దేశవ్యాప్త అత్యవసర హెల్ప్‌లైన్-ఎక్కడి నుంచైనా కాల్ చేయవచ్చు రియల్ టైమ్ బ్యాంకింగ్ కోఆర్డినేషన్-బ్యాంకులు, యూపీఐ యాప్‌లు ఒకే ప్లాట్‌ఫార్మ్ లో పనిచేస్తాయి. డబ్బు రికవరీకి ఎక్కువ అవకాశం-ముఖ్యంగా మొదటి 10-30 నిమిషాల్లో సాధారణంగా ఎక్కువ మంది దాగిపోవడం, ఆలస్యం చేయడం వల్ల డబ్బు తిరిగి వచ్చే అవకాశం తగ్గుతుంది. కానీ వెంటనే 1930కు కాల్ చేసేవారికి సైబర్ సెల్ త్వరితగతిన స్పందిస్తోంది.

**ప్రజలకు సూచనలు:**

మోసం జరిగిన క్షణంలోనే కాల్ చేయాలి లావాదేవీ వివరాలు, యుటి ఆర్, నంబర్, స్క్రీన్‌షాట్లు సిద్ధంగా ఉంచాలి. ఎవరికీ ఓటిపి, పిన్, పాస్‌వర్డ్ ఇవ్వకూడదు. పూర్తిస్థాయి కంప్లైంట్‌ను www.cybercrime.gov.in లో నమోదు చేయాలి.. ఏసి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.



# నేడు తెలంగాణ భవన్‌లో కేసీఆర్ కీలక సమావేశం

### సాగునీటి హక్కుల

### ప్రజా ఉద్యమం సంకేతాలు:



**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయంగా దాదాపు నిశ్శబ్దం పాటించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ పబ్లిక్ అరేనాలో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని చర్చలను ఆయన ఫామ్‌హౌస్ నుంచే నడిపిస్తుండగా నేడు ప్రత్యక్షంగా తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ ఎల్పీ-రాష్ట్ర కార్యవర్గాల సంయుక్త సమావేశం జరుగనుంది. ఈ సమావేశానికి కేసీఆర్ స్వయంగా అధ్యక్షత వహించనుండటం గులాబీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

**ఈ భేటీలో ముఖ్యంగా:**

కృష్ణా, గోదావరి సాగునీటి హక్కుల పరిరక్షణ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై వ్యూహాత్మక ప్రతికార చర్యలు మరో ప్రజా ఉద్యమం ప్రకటనా అవకాశం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బలమైన ప్రణాళిక అంటూ కీలక అంశాలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ వాదన ప్రకారం:**

తాము ప్రభుత్వం సమయంలో 91 టీఎంసీల కేటాయింపుల కోసం ప్రణాళికలు రూపొందించగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 45 టీఎంసీలకే అంగీకరించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు లాభం చేరుతోందని, రాష్ట్ర ప్రయోజనాలకు ప్రమాదమని కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం, ఆంధ్రప్రదేశ్ జలదోపిడీ అడ్డుకోవడంలో వైఫల్యం వంటి అంశాలపై కేసీఆర్ బహిరంగంగా ఆక్షేపణలు చేసే అవకాశముంది. సమావేశం అనంతరం మీడియా ముందు కేసీఆర్ మాట్లాడి, యుద్ధ ప్రాతిపదికన చేపట్టబోయే కార్యాచరణను ప్రకటించవచ్చనే పార్టీ వర్గాల అంచనా.. చాలా రోజుల తర్వాత తెలంగాణ భవన్ సందడి చేయబోతుండటంతో గులాబీ కేడర్‌లో మళ్లీ ఉత్సాహం పుట్టుకొస్తోంది.

# ఆసియాలోనే అతిపెద్ద ప్రార్థనా మందిరం

### క్రిస్టియానిటీ మతం కాదు మార్గం... పాల్సన్ రాజ్ జయప్రకాష్ ధన్యులు... కడియం శ్రీహరి





**అక్షర విజేత: హన్మకొండ/ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో శనివారం క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ముఖ్య అతిథులుగా హాజరైన కడియం శ్రీహరి మాట్లాడుతూ... క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్, సొసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవ. జయప్రకాశ్ కు అభినందనలని అన్నారు. ప్రజల్లో శాంతి,సమాదానము, ప్రేమ పక్రటించడంలో యేసు క్రీస్తు బోధలు గొప్పవని అయన అన్నారు. మందిరానికి ఇచ్చిన హామీలను త్వరలో నేరవేర్చుతానని అన్నారు. వర్దన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ... ప్రపంచమంతా చేసుకునే పెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఫౌండర్ రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు మాట్లాడుతూ... యేసుక్రీస్తు ప్రపంచ మానవాళి రక్షణ కోసం సిలువలో ప్రాణం పెట్టి తిరిగి లేచిన దైవ కుమారుడని అన్నారు. జనరల్ సెక్రటరీ జయప్రకాశ్ గోపు మాట్లాడుతూ... దేవుని ఆజ్ఞ అతిక్రమించడంతో లోకంలోకి పాపం వచ్చిందని, పాపులను రక్షించడానికే యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్టింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి సతిమణి, కరుణాపురం సర్పంచ్ గుర్రం రీణ, పెద్దపెండ్యాల సర్పంచ్ తోట నాగరాజు,టూరిజం అధికారి శివాజీ,నారాయణ రెడ్డి, జోసఫ్ ప్రభాకర్, సంగాల యిర్మియా, రవిపాల్, యోహోన్నపాల్, రాహెల్పాల్, తబిత పాల్, ఆరోగ్య రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాల్ పల్లి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ వెటర్నరీ టోర్నమెంట్



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ వెటర్నరీ టోర్నమెంట్ 40 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులకుఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని కోచ్ మామిడి శెట్టి రవి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని గ్రామాల నుండి క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలని ఈ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరి ఆధార్ కార్డు తీసుకొని రావాలని ఆదివారం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల గణపురం నందు 11 గంటలకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడలు జరుగునని క్రీడాకారులు తగిన సమయానికి తమటీములు పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు తగిన బహుమతి అందజేయడం జరుగుతుందని మామిడి శెట్టి రవి తెలిపారు.

# శానిటేషన్ పనులకై కమిషనర్ కి వినతి పత్రం



**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని పలు వార్డు లో క్రిస్టమస్ నూతన సంవత్సర వేడుకలకు శానిటేషన్ పనులు చేపించాలని కమిషనర్ పేరు మీద ఇన్వార్డ్ సెక్షన్లో స్థానిక మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ వినతి పత్రం అందజేసినారు . ఈ సదర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ.. అన్ని వార్డులో గల సిఎస్ఐ సెయింట్ పాల్ చర్చ్, షారోన్ ప్రార్థన మందిరం, యేసు స్వస్థత కల్వరి మినిస్ట్రీస్ గెచ్చేమనే ప్రార్థన మందిరం మందిరములలో క్రైస్తవ సోదర సోదరీమణులు అత్యంత వైభవంగా, ఎంతో భక్తిశ్రద్ధలతో డిసెంబర్ 25న ఏసుక్రీస్తు జన్మదిన తోపాటు నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటారని, ప్రజల సౌకర్యార్థం ప్రార్థన మందిరాల పరిసర ప్రాంతాలలో సానిటేషన్ పనులు సకాలంలో చేపించాలని, రాత్రి వేళల్లో మందిరానికి వెళ్తారు కాబట్టి లైటింగ్ ఏర్పాట్లు చేపించాలని, మున్సిపాలిటీ తరఫున ప్రతి ఏటా ఏర్పాట్లు చేపించిన విధంగా ఈసారి కూడా ఏర్పాట్లు చేపించాలని కమిషనర్కి వ్రాతపూర్వకంగా స్థానిక మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ తెలియజేసినారు .

# 108 మాతా శిశువు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి

### జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర






**అక్షర విజేత కృష్ణ :** నారాయణపేట జిల్లాలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లోని ప్రజలు అత్యవసరంగా అప్పుడే పుట్టిన నవజాత శిశువు, మరియు చిన్న పిల్లలకు అత్యవసరంగా ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే వెంటనే 108కి ఫోన్ చేసి,, మాత శిశువు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా సూపర్వైజర్ రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు, అత్యవసర సమయంలో మత శిశు మరియు అంబులెన్స్ లో వెంటిలేటర్ సదుపాయం మరియు ఇంకుబేటర్ మరియు ఆక్సిజన్ సౌకర్యం మరియు మందులు మరియు శిక్షణ పొందిన టెక్నీషియన్ కూడా అందుబాటులో ఉంటూ మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికిలేదా హైదరాబాద్ నీలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఉచితంగా తరలిస్తారు

# బోయిన్పల్లి అభివృద్ధికి మాధవరం ముద్దం నరసింహ యాదవ్‌లే చిరునామా



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బోయిన్పల్లి డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లు చిరునామాగా నిలిచారని బోయిన్పల్లి 119 డివిజన్ బీఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మేకల హరినాథ్ మాట్లాడుతూ, మాధవరం కృష్ణారావు, ముద్దం నరసింహ యాదవ్‌ల అభివృద్ధిని విమర్శించే స్థాయి కొందరికి లేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో వచ్చే గంగిరెద్దుల్లా తాత్కాలిక విమర్శలు చేసే వారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో, ముఖ్యంగా బోయిన్పల్లి డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లకే దక్కుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో బోయినీ చెరువు అభివృద్ధి, చెరువు కట్టపై రహదారులు, వాకింగ్ ట్రాక్‌లు, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటీ హాల్లు, బస్తీ దవాఖానాల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ప్రతి కాలనీ, బస్తీలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు రెయిన్ వాటర్ డ్రెయిన్‌లు, పార్కుల్లో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించారని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల ఫలితంగానే ప్రజలు మూడుసార్లు వరుసగా మాధవరం కృష్ణారావు, ముద్దం నరసింహ యాదవ్‌లను భారీ మెజారిటీతో గెలిపించారని మేకల హరినాథ్ అన్నారు. తమ ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లపై చౌకబారు ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం నర్సింగరావు, కోమటి బాలరాజు, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, రాజు గౌడ్, వాసు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

### 33 ఓట్ల మెజారిటీతో గెలుపు

### గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### నవాబ్ పేట్ సర్పంచ్ గాజులగూడెం నరసింహారెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని నవాబ్ పేట్ నూతన సర్పంచ్ గాజులగూడెం నరసింహారెడ్డి అన్నారు. 33 ఓట్ల మెజారిటీతో గెలిపించిన గ్రామ ప్రజలందరికీ సదా రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. శనివారం నవాబుపేట నూతన సర్పంచ్ మీడియా తో మాట్లాడారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలు ఫార్మేషన్ రోడ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజల భాగస్వామ్యం ఉండాలని ఆకాంక్షించారు. నన్ను సర్పంచుగా గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు,శ్రేయోభిలాషులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామ ప్రజల ఆశీర్వాదం మరువలేనిది

### కావలి కొండల్ యాదవ్ 849 ఓట్ల మెజారిటీతో గెలుపు

### గ్రామ ప్రజల ఆశీర్వాదంతో దక్కిన విజయం

### భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

### గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రశ్నించిన గొంతుకు లభించిన గౌరవం

### ప్రజల ఆశీస్సులే దైవాశిస్సులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తికి ప్రజలు బ్రహ్మరథం పడతారనడానికి నిదర్శనం ఎల్లకొండ గ్రామ నూతన సర్పంచ్ కావలి కొండల్ యాదవ్ గెలుపుకు నిదర్శనమని ప్రజలు కొనియాడారు. బహుశా నవాబు పేట్ మండల పరిధిలోనే ఎల్లకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి కొండల్ యాదవ్ కే 849 ఓట్ల మెజారిటీ లభించిందేమోనని ఇప్పటికీ ప్రజలు చర్చించుకుంటున్నారు. శనివారం నవాబుపేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటం చేసిన అనంతరం లభించిన విజయాన్ని ఎల్లకొండ ప్రజలకే అంకితమని సర్పంచుగా గెలిచిన కావలి కొండల్ యాదవ్ ధీమాగా వ్యక్తం చేశారు. అనునిత్యం ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే నాకు ఈ విజయం దక్కిందని ఆయన అన్నారు. నా పాలనలో ప్రజలే పాలకులుగా ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలు, సమస్యలు పరిష్కరించడంలో మొహమాటం లేకుండా ఎల్లప్పుడూ ముందు ఉంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నా గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు నా శ్రేయోభిలాషులకు హితైషులకు శ్రేయోభిలాషులకు బంధుమిత్రులకు సదా రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేసారు.

# ఘనంగా జామినిలో పోషణ ఆహారోత్సవం





**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ సాత్నల, మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల జామినిలో "పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్" లో భాగంగా విద్యార్థులు ఇంటి దగ్గర తయారు చేసిన దాదాపు 40 రకాల వంటకాలను పోషణ ఆహారోత్సవం లో ప్రదర్శన చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు కొనుగోలు చేశారు. ఘుమఘుమలాండే వాసనతో, విభిన్నమైన రుచులతో సందడిగా మారింది. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతు ఫుడ్ ఫెస్టివల్ ను జామిని పాఠశాలలో వివిధ రకాల వంటకాలతో ఘనంగా నిర్వహించామని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం గురించి అవగాహన కోసం పోషణ ఆహారోత్సహం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు అని అన్నారు. విద్యార్థులు బురేలు, గారేలు, గరిజలు, లడ్డులు, బజ్జీలు సోలాల బిర్యానీ, గులాబ్ జాబ్, జోన్న రోట్టేలు, పరోటా, ఆటుకులు, కచ్చికాయల తదితర 40 రకాల పిండి వంటకాలు తీసుకొని వచ్చారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ నైతం దేవుబాయి, ఇటివల ఎన్నికల్లో గెలుపోందిన సర్పంచ్ అభ్యర్థి కుమ్ర ఇస్తారి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంజీవ్ రెడ్డి, కాన్ప మేడిగుడ రోడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ రావు ఉపాధ్యాయురాళ్ళు జ్యోతి, జయశ్రీ, ఉపాధ్యాయులు గంగన్న, పెంటపర్తి ఊశన్న, మూనాహిద్, పోచ్చిరాం మరియు పేరెంట్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా కో-ఆర్డినేటర్ గా కొత్తపల్లి రాజ్ కుమార్



**అక్షర విజేత బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా కో-ఆర్డినేటర్ - డాక్టర్స్ సెల్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్‌గా కొత్తపల్లి రాజ్ కుమార్ (శ్యామ్ )ని నియమించబడినట్లు రాష్ట్ర ఛైర్మెన్ డా.రాజీవ్ తెలియజేయడం జరిగింది. ఈ మేరకు శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వాన్ని సమర్థించడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యం

### ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు

### నాగిరెడ్డిపల్లి సర్పంచ్ గొల్ల శేఖర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తానని నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గొల్ల శేఖర్ అన్నారు. శనివారం నాగిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గొల్ల శేఖర్ మీడియాతో మాట్లాడుతూ, ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు సదా రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ ముందుకు వెళ్తానని ఆయన అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు, రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. నన్ను గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు అని అన్నారు.

## బన్సీలాల్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్ పంపిణీ చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ నియోజకవర్గం, బన్సీలాల్‌పేట్‌లోని గుండా ఈశ్వరయ్య మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి ఐడిబిఐ బ్యాంక్ సహకారంతో సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ.2 లక్షల విలువైన పాఠశాల ఫర్నిచర్, సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అవసరమైన వసతులను దృష్టిలో ఉంచుకొని ఈ సామాగ్రిని అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన, కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించడం, విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం, మరుగుదొడ్ల నిర్వహణను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల ప్రభుత్వ పాఠశాలలకు టాయిలెట్ మిషన్లు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను తన జీతం నుంచే చెల్లించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యనభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు మాతృభాష అయిన తెలుగుకు ప్రాధాన్యం ఇస్తూనే, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఆంగ్ల భాషను కూడా సమర్థంగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట కార్పొరేటర్ చీర సుచరిత శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అండగా ఉంటాం టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను త్వరలోనే అందజేసేలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ꠄ%టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ చిలుక ఉపేందర్ రెడ్డి, హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్%ꠄ% సరూర్ నగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన లబ్ధిదారులు ఆయనను కలిసి తమ విన్నపాన్ని అందజేశారు. మంకల్ %ꠄ%సర్దార్ నగర్‌లో ప్రభుత్వం తమకు కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాలు ఉన్నప్పటికీ, ఇంకా గృహ ప్రవేశం కల్పించలేదని వారు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ:మంకల్ సర్దార్ నగర్‌లో ఇళ్ల పట్టాలు పొందిన ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూస్తాం.ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను వేగవంతం చేస్తాం.ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్లు అప్పగించేలా చొరవ తీసుకుంటాం.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు దక్కేలా చూస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు శేషు, శేఖర్, ప్రసాద్,అశోక్, మల్లయ్య, రవి, మరియమ్మ,గీతాంజలి, మమత, మణెమ్మ,పల్లె సంగీత, కంచర్ల యాదమ్మ, జయమ్మ, పద్మ, సంతోష్, అనిత, ఎస్.కె. జారియా, అస్మా తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్ర ప్రతిభ పాటవపరీక్షల్లో విజయం సాధించిన శివంపేట కేజీబీవీ విద్యార్థినిలు!

అభినందించిన కేజీబీవీ ప్రత్యేక అధికారి మంజుల!!



**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గణితశాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షల్లో తెలుగు మీడియం విభాగంలో శివంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విజయం సాధించారు. ప్రథమ స్థానం నిఖిత, ద్వితీయ స్థానం సక్కుబాయి, తృతీయ స్థానం జయంతిక మండల స్థానంలో విజయం సాధించారు. ఈ సందర్భంగా కేజీబీవీ గణితశాస్త్ర ఉపాధ్యాయురాలు రాధిక మరియు కేజీబీవీ ప్రత్యేక అధికారి మంజుల పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి కేజీబీవీ పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క పూర్తిగా తొలగిస్తే కానీ బిల్లులు చెల్లించవద్దు

కార్పొరేటర్ శాంతి సాయిజన్..





**అక్షర విజేత,నాచారం :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని నాచారం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తీసేస్తే గాని బిల్లులు చెల్లించవద్దని కార్పొరేటర్ చెప్పారు.గత కొద్ది రోజులుగా నాచారంలోని హెచ్ఎంటి నగర్ మరియు ఇందిరానగర్లలో దోమల సమస్య రోజురోజుకు పెరుగుతూ వస్తోంది దీనికి ప్రధాన కారణం హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులో విపరీతంగా వచ్చి చేరిన గుర్రపు డెక్క. హెచ్ఎంటి పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు కొరకు సంవత్సరం గుర్రపు డెక్క తొలగింపు మెయింటెనెన్స్ దక్కిన కాంట్రాక్టర్ చెరువులో గుర్రపు డెక్క ఒకసారి పూర్తిగా తొలగించి సుమారు నాలుగు ఐదు నెలల క్రితం ఎఫ్ టి సి యంత్రాన్ని హెచ్ఎంటి చెరువు నుంచి వేరే చెరువుకు తరలించడం జరిగింది.అప్పటినుంచి చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించి మెయింటెనెన్స్ చేసే నాథుడే లేకుండా పోయారు. ఇదే విషయమై ఎంటమాలజీ ఏస్ ఈ మాధవరెడ్డి ని హెచ్ఎంటి చెరువు వద్దకు ఈరోజు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పిలిపించడం జరిగింది గుర్రపు డెక్క తొలగింపు కాంట్రాక్టు ను ఇంజనీరింగ్ అధికారులు చూస్తున్నారనిచెప్పటంతో .చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగించే వరకు కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించవద్దని ఎల్బీనగర్ ఇంజనీరింగ్ ఎస్ ఈ అశోక్ రెడ్డి ని ఫోన్లో తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయి జన శేఖర్ విట్టల్ యాదవ్ కట్ల బిచ్చన్న గౌడ్ మోహన్ రెడ్డి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి మక్బూల్ నర్సింగ్ రావు వాసు వీరాంజనేయులు రవీందర్ రెడ్డి రామారావు బాల్రెడ్డి సుభాష్ యాదగిరి రెడ్డి చంద్రశేఖర్ కొండయ్య ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి లోయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం









**అక్షర విజేత, గణపురం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధర్మ ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం రాష్ట్రంలోనే మొట్టమొదట భూపాలపల్లి పట్టణం సుభాష్ కాలనీలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఇతర ముఖ్య నాయకులతో కలిసి హాజరై, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూసనాతన ధర్మపరిరక్షణకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ధర్మ ప్రచారం ద్వారా సమాజంలో నైతిక విలువలు, శాంతి,ఐక్యత పెంపొందుతాయని ఎమ్మెల్యే అన్నారు. దివ్య కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత , భక్తులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నాగండ్ల దీపక్ చౌదరి పదవీ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల













**అక్షర విజేత ఖమ్మం:** ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం బీజేపీ దేశ ద్రోహమే.ఉపాధి కూలీలకు బిల్లు పైన రామ్ అంటూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క గ్రామ పంచాయతీ లో బీజేపీ ని గెలిపించకుండా తీర్పు ఇచ్చిన జిల్లా ప్రజలకుధన్యవాదాలు పార్టీలో ఉండి పదవిలో ఉంటూ కాంగ్రెస్ కు నష్టం చేసే నాయకుల నేతల వల్ల కొన్ని గ్రామాల్లో ఓటమి.పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యం ఉంటుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు మద్దతుగా పంచాయతీ ఫలితాలు.ఖమ్మం లో ఆ అరాచకం అవినీతి వేధింపు రాజకీయాలు లేకుండా ప్రశాంతమైన ఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి ఏమి ఆశించారో నిజమయ్యేలా ప్రజా పాలన.

## అల్వాల్ ఆర్యవైశ్య సంఘం అమావాస్య అన్నప్రసాదానికి విశేష స్పందన




**అక్షర విజేత , హైదరాబాద్ బ్యూరో:** అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం సేవాభావానికి ప్రతీకగా నిలుస్తోంది. గత తొమ్మిది నెలలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం ఈ నెల అమావాస్యన కూడా ఘనంగా జరిగింది. సమాజంలో పేదలు, అవసరమైనవారికి ఆహారం అందించాలనే లక్ష్యంతో సంఘ సభ్యులు స్వయంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు, స్థానిక ప్రజలు అన్నప్రసాదాన్ని స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. కుల, మత భేదాలు లేకుండా అందరికీ అన్నప్రసాదం అందించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, "సమాజ సేవే మా సంఘానికి ప్రధాన ధ్యేయం. ప్రతి అమావాస్యనూ అన్నప్రసాద కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా, నిరంతరంగా కొనసాగిస్తాం" అని తెలిపారు. డిసెంబర్ నెల అమావాస్య అన్నప్రసాద కార్యక్రమానికి గుండ జగ్గయ్య, మంచాల రవీందర్, తడక వెంకటేష్, అయిత సత్యం, తిప్పరాజు శ్రీనివాస్, ఉప్పల నరేందర్, కామని సంతోష్, బెలిదే రమేష్, బచ్చు నరేష్, తోదుపునూరి బాలేశ్వర్, ఉప్పల లక్ష్మణ్, దోమకొండ శ్రీనివాస్, మంచుకొండ నాగేందర్ రావు, మంచాల ప్రభాకర్, దోమకొండ రామచంద్రం, పురం లక్ష్మయ్య, కొమురవెల్లి రాజు, గజవాడ శ్రీనివాస్, బుద్ధ అంజయ్య, పొద్దుటూరి శంకర్, రెడ్డిశెట్టి వెంకటేష్, కోటికె నాగేందర్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, మంచికంటి నాగేశ్వర్ రావు, చీకోటి నాగరాజు, మర్పడగ విశ్వనాథం, పప్పుల రాజేందర్, ప్రొద్దుటూరి నాగేశ్వర్ రావు, బేజుగామ లక్ష్మీనారాయణ, బచ్చు ప్రశాంత్, నేతి రూపేష్ తదితరులు కాంట్రిబ్యూషన్లు అందించారు. పుష్పలత ప్రత్యేక సహకారం అందించారు. స్థానిక ప్రజలు, భక్తులు ఈ సేవా కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

## గ్రామంలో అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం





కందుకూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

పెన్షన్లు రాని వృద్ధులకు పెన్షన్లు ఇప్పిస్తా

గ్రామ ప్రజలకు నిత్యం అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం చేస్తా

**అక్షర విజేత మహేశ్వరం :** సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు, కందుకూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు అన్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ సరికొండ పాండు మాట్లాడుతూ కందుకూరు గ్రామంలో అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని అలాగే పెన్షన్లు రాని వృద్ధులకు పెన్షన్లు ఇప్పిస్తా అని పాండు అన్నారు. కందుకూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని పాండు అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీసీ, రోడ్లు, డ్రైనేజ్,వాటర్ ప్రధాన సమస్యలు ఏమైనా ఉన్నా తక్షణమే పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వ ఉన్నందున స్థానిక ఇంచార్జ్ కెఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆయనతో మాట్లాడి కెఎల్ఆర్ సహకారంతో కందుకూరును అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న సమస్యలు కూడా వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. స్థానిక ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకురావాలని కోరారు. మీడియా వారు కూడా ఏమన్నా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కారం చేస్తానని సర్పంచ్ పాండు అన్నారు. ఈనెల 22 ప్రమాణ స్వీకారం తర్వాత ప్రజా సమస్యలపై దృష్టి పెడతానని ఆయన అన్నారు.నాపై నమ్మకం ఉంచి ప్రజలు నన్ను గెలిపించినందుకు పేరు పేరు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం,ఖమ్మం జిల్లా ఏకగ్రీవ ఎన్నిక








**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం జిల్లాలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్,వైద్య విధాన పరిషత్,డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో పని చేస్తున్న సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ రావటంతో ఏకగ్రీవంగా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీఎన్జీవోస్ యూనియన్ కోశాధికారి వల్లపు వెంకన్న ప్రకటించారు. ఎన్నిక అనంతరం జరిగిన కార్యక్రమానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథి గా విచ్చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం సంతోషంగా ఉందని, అందరూ ఐక్యంగా ఉంటూ సభ్యుల సమస్యల పట్ల స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఇట్టే కిరణ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధిక సంఖ్యలో కేడర్లు, మహిళా ఉద్యోగులు ఉన్న అధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన వైద్య ఆరోగ్యశాఖలో సమస్యలు కూడా ఎక్కువగా ఉన్నాయని ఆ సమస్యల పరిష్కారానికి టిఎన్జిఓస్ యూనియన్ ద్వారా కృషి చేస్తామని తెలియజేశారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెడికల్ డిపార్ట్మెంట్ కి చెందిన వారు ఉండటం డిపార్ట్మెంట్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందు ఉండే జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు కి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ కొమరగిరి దుర్గాప్రసాద్, టీఎన్జీవోస్ సెంట్రల్ కార్యదర్శి జెడ్. ఎస్. జైపాల్, టిఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్ర శేఖర్, రాధికా రెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, మహిళా విభాగం కన్వీనర్ బి. వి సుబ్బమ్మ టిఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి,వివిధ యూనిట్స్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద పుల్లయ్య, జాబిశెట్టి శ్రీనివాసరావు,గుర్రం శ్రీనివాసరావు అనంత రాములు, నెల్లూరి రవి, ముఖీద్ టీఎన్జీవోస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నూతన టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం, ఖమ్మం జిల్లా బాధ్యులుగా ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికైన అభ్యర్థుల పేర్లు అధ్యక్షుడు సి ఎచ్.సైదులు, కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. కార్యదర్శి ఎన్. లావణ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్నారు.అసోసియేట్ అధ్యక్షులు వై. విజయశ్రీ ఉపాధ్యక్షుడు జి. లక్ష్మీనర్సయ్య ఉపాధ్యక్షుడు బి. వీరన్న ఉపాధ్యక్షురాలు (మహిళ) ఎన్. ఉమ సంయుక్త కార్యదర్శి జి. కృష్ణ సంయుక్త కార్యదర్శి టి. సాయికృష్ణ సంయుక్త కార్యదర్శి (మహిళ) డి. పద్మ కార్యాలయ కార్యదర్శి ఎ. సుజాత క్రీడా కార్యదర్శి ఎం. పద్మ కోశాధికారి పిరంగి. శ్రీను ప్రచార కార్యదర్శి బి. మంగీలాల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. నాగేశ్వరావు ఈ.సి సభ్యుడు-I ఎం. శివ ఈ.సి సభ్యుడు-I డి. దుర్గా ప్రసాద్ ఈ.సి సభ్యురాలు-II బి. జయశ్రీ ఈ.సి సభ్యురాలు (మహిళ) ఎస్ .శ్యామల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ప్రభుత్వ సదుపాయాలతో తెలంగాణ క్రీడాకారులు ప్రపంచ స్థాయికి ఎదగాలి

**శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్..**




**అక్షర విజేత, మేడ్చల్ :** తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అందిస్తున్న సదుపాయాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలోని జగన్ గూడ మైనారిటీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ మైనారిటీ గురుకుల సొసైటీ ఉమ్మడి జిల్లాల అండర్ 14, 17, 19 క్రీడా పోటీలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలిసి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.వికారాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాలకు చెందిన ఖోఖో పోటీలను టాస్ వేసి ప్రారంభించారు.ఈ పోటీల్లో మూడు జిల్లాల నుంచి సుమారు 900 మంది క్రీడాకారులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయం మరొక విజయానికి నాంది కావాలని, ఓటమితో కుంగిపోకుండా మరింత కష్టపడి ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు.క్రీడలు శారీరక,మానసిక వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు.ప్రతి వ్యక్తిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కబడ్డీ,క్రికెట్ వంటి క్రీడల్లో భారత ఆటగాళ్లు ప్రపంచాన్ని శాసిస్తున్నారని,తెలంగాణ క్రీడాకారులకు కూడా గొప్ప భవిష్యత్తు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.అవసరమైన శిక్షణ అందించే వ్యాయామ ఉపాధ్యాయులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ కాంతమ్మ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా ఆర్టీఏ భీమిడి జైపాల్ రెడ్డి,ఆర్డీవో వెంకట్ ఉపేందర్ రెడ్డి,ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిడిపల్లి వేణుగోపాల్ రెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, తుంకి రమేష్,సాయిపేట శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కలసిన అల్లాపూర్ గ్రామ సర్పంచ్




**అక్షర విజేత, తాండూరు :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో అల్లాపూర్ (బి) గ్రామపంచాయతీ బీఆర్ఎస్ అభ్యర్థి జంగం వీరయ్య గెల్పొందిన విషయం తెలిసిందే దీంతో భారీ మెజార్టీ తో గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి జంగం వీరయ్య అలాగే ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్స్ గ్రామ యువ నాయకులు శనివారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు కేటీఆర్ ను భారత రాష్ట్ర సమితి తెలంగాణ భవనంలో ,తాండూరు మాజీ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి,తో కలసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బషీరాబాద్ మండలం,గ్రామం అల్లాపూర్ (బి) బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జంగం వీరయ్య కేటీఆర్ ని కలవడం హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యంగా సర్పంచుల విధులు,నిర్వహణ,హక్కులు గుర్తు చేస్తూ సర్పంచుల కు నూతన ఉత్సవాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్),శ్రీశైల్ రెడ్డి పంజుగుల,ఉపసర్పంచ్ కె.మహేష్,మాజీ ఎంపీటీసీ సురేష్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు రాజు గౌడ్,సిద్ధార్థ,ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనల్లో ఎమ్మెల్యే రేవూరి...!




**అక్షర విజేత: హన్మకొండ :** హనుమకొండ జిల్లాలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో శనివారం నాడు నిర్వహించిన విద్యా వైజ్ఞానికా ప్రదర్శనలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ...విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని ఆలోచనలను పెంపొందించేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయి అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా సెయింట్ పీటర్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025 ముగింపు కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు తో కలిసి పరకాల రేవూరి పాల్గొన్నారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి షీల్డ్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్న

**తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకర్ మధుమోహన్**




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల లోని శ్రీ జన్నాయి గూడెం లక్ష్మీనరసింహస్వామి ఆవరణలో శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం వద్ద శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం బ్రహ్మశ్రీ రంజిత్ గురుస్వామి కరకమలమచేత నిర్వహించారు మరియు ఉప్పునూతల సుధాకర్,గురుస్వామి 18 సంవత్సరాలు మాలధారణ పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా పదునెట్టాంబడి పూజ కొబ్బరి చెట్టు పూజ నిర్వహించారు, రావిరాల స్వాముల ఇరుముడి మహా పూజ కార్యక్రమం కనుల పండుగ జరిగింది తదుపరి తీర్థ ప్రసాదాల అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో రావిరాల సన్నిధానం గురు స్వాములు రావిరాల సన్నిధానం స్వాములు మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ క మధు మోహన్, మాజీ కౌన్సిలర్ బోధ యాదగిరి రెడ్డి, వై శివకుమార్ గౌడ్,కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగ రెడ్డి, రావిరాల మాజీ సర్పంచ్ బోధ జైపాల్ రెడ్డి, మరియు పెద్దలు మహిళలు చిన్నారులు 4000 మంది భక్తులు ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఏ ఆటంకాలు లేకుండా శబరిమల యాత్ర దిగ్విజయంగా సాగాలని అయ్యప్ప స్వామి వారి తిరిగి ఇంటికి క్షేమంగా వెళ్ళేదాకా స్వామి వారి కృప వారిపై ఉండాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి పైన స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆ అయ్యప్పస్వామి వేడుకున్నారు,

# తపస్ బిచ్కుంద అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ముత్యాల సందీప్, పేర్శెట్టి శంకర్

**విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి : సందీప్, శంకర్**



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) బిచ్కుంద, జుక్కల్ మండలాల తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. బిచ్కుంద మండల తపస్ అధ్యక్షుడిగా ముత్యాల సందీప్, ప్రధాన కార్యదర్శిగా పేర్శెట్టి శంకర్ లను ఎన్నుకోగా, జుక్కల్ మండల తపస్ అధ్యక్షుడిగా జయచంద్, ప్రధాన కార్యదర్శిగా పత్తి సందీప్ ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపస్ ఎన్నికల అధికారి యం.రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తపస్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. విద్యారంగంలో నెలకొన్న ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు, మెడికల్ బిల్లులు,, 317 బదిలీల ఆలస్యం, పదవీ విరమణ ప్రయోజనాల జాప్యం, పీఆర్సీ వంటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తపస్ ప్రధాన లక్ష్యమని, ఉపాధ్యాయుల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు సంఘాన్ని మరింత బలోపేతం చేసి, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రచ్చ శివకాంత్, హీరా, జనార్ధన్, సంజయ్, అనిల్ రెడ్డి, జయచంద్, సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్



**చంద్రమ్మ కుటుంబానికి 55000/ ఆర్థిక సాయం అందించిన కాసుల సురేష్**



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం కొరిమి చంద్రమ్మ, మన మధ్య లేరని తెలుపుటకు చింతిస్తున్నాము. గత 30 సంవత్సరాలుగా సిరిగిరిపురం ప్రాథమిక పాఠశాలలో ఎనలేని సేవలు అందించారు. వారికి గ్రామస్తులు ప్రతి ఒక్క విద్యార్థి కూడా రుణపడి ఉంటారని తెలుపుచున్నాము. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుచున్నాము. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి చంద్రమ్మ, అంత్యక్రియలకు దశదినకర్మ నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 55000/బి యాబై ఐదు వేల రూపాయలు అందజేసిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్. గ్రామస్తులు పాల్గొన్నారు

# గొట్టి ముక్కల ఉప సర్పంచ్ ఎన్నికను రద్దు చేసి తిరిగి నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గొట్టుముక్కల వార్డు సభ్యులు**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఎన్నికను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు చాకలి బిచ్చమ్మ, గజ్జల కృష్ణయ్య, జైదు పల్లి ప్రమీల, చనగల్ల దశరథ్, నెమలిక లక్ష్మి లు శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలో మొత్తం 10 వార్డులు ఉన్నాయని తెలిపారు. పది వార్డులలో ఐదు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీకి చెందినవారము గెలిచామని అన్నారు. మిగతా 5 వార్డు మెంబర్లు స్వతంత్రులుగా, వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదు మంది వార్డు మెంబర్లు ఉన్నందున గొట్టుముక్కల గ్రామ ఉపసర్పంచ్ ఎన్నికను రద్దుచేసి కోరం ఉన్న కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లలో ఒకరికి ఇవ్వాలని అన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సర్పంచ్ అభ్యర్థి జూకంటి మధుసూదన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి - పట్నం మహేందర్ రెడ్డి




**అక్షర విజేత,మేడ్చల్ కలెక్టరేట్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని వివిధ సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలిలో పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లాలో శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటించి ఘట్ కేసర్ లోని బంధన్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డితో కలిసి 350 మంది లబ్ధిదారులకు రూ.4 కోట్ల 6 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఘట్కేసర్ మండలంలో 46 మందికి, మేడిపల్లిలో 110 మందికి, కీసరలో 60 మందికి, కాప్రా లో 16 మందికి మూడు చింతలపల్లి మండలంలో 32 మందికి, మేడ్చల్ మండలంలో 86 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సుల ప్రయాణాలను కల్పించడంతోపాటు అర్హులైన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులను, సన్న బియ్యం ను కొత్తగా పంపిణీ చేసిందని చెప్పారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లా మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నామని పేర్కొంటూ50 చర్చిలకు 30 వేల చొప్పున 15 లక్షల నిధులను మహేందర్ రెడ్డి పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, ఆర్టీఏ సభ్యులు జైపాల్ రెడ్డి, హజ్ కమిటీ సభ్యులు ముజీబ్, ఘట్కేసర్ మండల తహాసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధే తన పరమావధిగా నిరంతరం పనిచేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. శనివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు, ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. వారి వినతులను శ్రద్ధగా ఆలకించిన ఎమ్మెల్యే వివేకానంద్, ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరశైవ సభ్యుడు సంగయ్య పై దాడి దుర్మార్గం..

వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

తాండూర్ వీరశైవ సభ్యులు

డీఎస్పీకి వీరశైవ సమాజం ఫిర్యాదు





**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా పంచాయతీ ఎన్నికల్లో కోట్ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన మడపది బసమ్మ గారి భర్త సంగయ్య స్వామి పై రాత్రి సమయంలో దాడికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అని తాండూరు వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు అన్నారు. శనివారం తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కోట్ పల్లి సర్పంచ్ మడపతి బసమ్మ భర్తపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారని గుర్తు చేశారు. సంగయ్య స్వామి పై దాడికి పాల్పడడం వీరశైవుల మనోభావాలను దెబ్బతీసిందని అన్నారు. సర్పంచ్ భర్తపై దాడి చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. దాడి ఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్లి.. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, సర్పంచులు కరణ్ కోట్ రాజ్ కుమార్, చిట్టిగణాపూర్ పటేల్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేధస్సుకు చెస్ ఉత్తమ ఆయుధం

చెస్ విజేతలకు ఆర్బిఓఎల్ ఎండి

బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం బహుమతి









**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తాండూర్ చెస్ చాంపియన్‌షిప్%-%2025 పోటీల్లో విజేతగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్బిఓఎల్ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి అభినందించి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సరళ రెడ్డి మాట్లాడుతూ, చెస్ ఆట మేధస్సు వికాసానికి, ఏకాగ్రత పెంపొందించేందుకు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, హిందూ ధార్మిక పరిషత్ సంయుక్తంగా నిర్వహించాయి.

# వరుసగా రెండోసారి సర్పంచ్‌గా జాదవ్ కళ్యాణి మహేందర్ విజయం

**అక్షర విజేత బోథ్ ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని సవర్గం గ్రామపంచాయతీలో ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఒక్కసారి సర్పంచ్ పదవి దక్కించుకోవడానికే అభ్యర్థులు నానా కష్టాలు పడిన ఈ ఎన్నికల్లో, పలువురు గెలుపు ముంగిట బోల్తా పడిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే ఈ హోరాహోరీ పోటీలో నేరడిగొండ మండలం రోడ్డు సవర్గం గ్రామానికి చెందిన జాదవ్ కళ్యాణి మహేందర్ ప్రజల మద్దతుతో వరుసగా రెండోసారి సర్పంచ్‌గా ఎన్నికై ప్రత్యేక గుర్తింపు పొందారు. సవర్గం గ్రామపంచాయతీ ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ కాగా, ఎస్టీ మహిళగా బరిలోకి దిగిన ఆమె మరోసారి విజయం సాధించి రెండోసారి సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. గత ఐదేళ్ల పాలనలో గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన పనులే మళ్లీ తనకు ప్రజల ఆదరణను తీసుకొచ్చాయని జాదవ్ కళ్యాణి మహేందర్ ఈ సందర్భంగా తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో తాను నిరంతరం కృషి చేసినట్లు చెప్పారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రానున్న కాలంలో మరింత అంకితభావంతో పని చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. సవర్గం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని



స్పష్టం చేశారు. వరుసగా రెండోసారి సర్పంచ్‌గా ఎన్నికైన జాదవ్ కళ్యాణి మహేందర్‌కు గ్రామ ప్రజలు, అభిమానులు, నాయకులు శు



భాకాంక్షలు తెలియజేశారు. ఆమె విజయం సవర్గం గ్రామంలో ఉత్సాహాన్ని నింపింది.

# కల్లుగీత కార్మిక సంఘంజిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మానం







కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండాలి..

టీఎస్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్

సంఘం సీనియర్ నాయకులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్

**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** ములుగు: కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్.జిల్లా అధ్యక్షులు గుండె బోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గీత కార్మికులకు పిలుపునిచ్చారు. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంఘం ఆఫీసులో సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ అధ్యక్షతన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా నరసయ్య గౌడ్ రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతన ప్రజాప్రతినిధులు కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఉద్యమాలకు బాసటగా నిలవాలని అన్నారు. జిల్లాలో ఒక సర్పంచ్ ఐదు ఉపసర్పంచ్ లు 8 వార్డ్ మెంబర్లు గెలవడం జరిగిందని అన్నారు.. ఇంచర్ల సర్పంచ్ మున్నేపల్లి కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను సంఘ ఆధ్వర్యంలో సన్మానం చేయడం ఒక కల్లుగీత కార్మిక సంఘానికి దక్కుతుందని అన్నారు. 68 సంవత్సరాలుగా రాజకీయాలకు అతీతంగా కల్లుగీతకార్మికుల సమస్యల మీద ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు తాడూరి సంపత్ కుమార్ గౌడ్.(పేరూరు) పాలకుర్తి మౌనిక గౌడ్ (లక్ష్మి పురం) పాలకుర్తి బాబు గౌడ్ (కాటాపూర్)బండి రాజశేఖర్ గౌడ్ (దుంపిల్లా గూడెం )వార్డు మెంబెర్స్ అంతటి రాము గౌడ్ బుర్ర సోమయ్య గౌడ్ గుండెబోయిన రజిత గౌడ్ మార్క రాజు గౌడ్.బుర్ర మహేష్ గౌడ్ పొన్నం రాము గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు సత్య నారాయణ గౌడ్ పులి రమేష్ గౌడ్ కారుపోతుల సత్యం గౌడ్ లోడే శ్రీనివాస్ గౌడ్ రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ కాసగానిస్వామి గౌడ్ గునిగంటి శోభన్ గౌడ్ చౌగానిస్వప్న గౌడ్ మాజీ ఎంపీటీసీ పులి నరసయ్య గౌడ్ పులి ప్రకాష్ గౌడ్ తో పాటు 40 మంది పాల్గొన్నారు.

# ఇంచెంచేరుపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహం

పార్టీ నుండి బయటికి వెళ్లి స్వాతంత్రంగా సేవ చేద్దామని ఆలోచన

పార్టీని భుజం మీద వేసుకున్న కార్యకర్తలకే కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు

చిన్నాల స్రవంతి - రాజు వార్డునెంబర్



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** వెంకటాపూర్ మండలం ఇంచెంచరుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హామీలు గందరగోళం గత రెండు రోజుల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గ్రామ కమిటీ అధ్యక్షులు కోమండ్ల తిరుపతి రెడ్డీ , గ్రామ సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థి సభవత్ ఇశ్రానాయక్ లు గ్రామ ఉప సర్పంచ్ గా ఇస్తారనిహామీ ఇచ్చి మోసం చేయడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఉండడం కంటే స్వాతంత్రంగా ప్రజలకు సేవ చేయడం మేలు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ప్రజలు గ్రామ కూడా వేరే దారి చూసుకునే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని ఇంచెంచెరువు పల్లి గ్రామంలో భుజాల మీద వేసుకొని కష్టం వచ్చినా నష్టం వచ్చిన చేదోడువాదిడిగా ఉంటూ పార్టీకి సేవ చేసుకునే వాళ్లకి ఈరోజు కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇలాగే బాధపడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని అన్నారు పార్టీలో కొత్తగా జాయిన్ అయిన వారికి పదవులు ఇచ్చుకుంటూ గ్రామాన్ని ఆగం చేస్తున్నారని అన్నారు పార్టీని భుజం మీద వేసుకొని తిరిగేవారికి కార్యకర్తలు నిరుత్సాహంగా ఉన్నారని అన్నారు. ఇది ఇలాగనే కొనసాగితే రాబోయే రోజులలో ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం చాలా కష్టమని అన్నారు

# సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం



**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ ఏర్పాటు అయ్యి 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న సీనియర్ ఫోటోగ్రాఫర్లకు హనుమకొండలోని బాలసముద్రంలో గల కాళోజి కళాక్షేత్రంలో శనివారం సన్మానం నిర్వహించారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన మోడం శ్రీనివాస్ మహావీర్ ఫోటో స్టూడియో, దేశిని మహేందర్ గౌడ్ శ్రీరామ ఫోటో స్టూడియో, లక్ష్మీదేవి పేటకు చెందిన బీరెల్లి రమేష్ రవిరాజా ఫోటో స్టూడియోల వారిని ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, అసోసియేషన్ కమిటీ సభ్యులచే శాలువాలతో సత్కరించి మేమంటూ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేశామని రాబోయే రోజుల్లో కూడా సంఘం అభివృద్ధిలో పాలుపంచుకుంటామని వారు అన్నారు. ఫోటోగ్రఫీ సంఘంలో సుమారు 20 సంవత్సరాల క్రింద చేరి సంఘంలో ఎనలేని సేవలు చేసినందుకుగాను ఈ సత్కారం మాకు లభించిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులతోపాటు వెంకటాపూర్ మండల ఫోటోగ్రాఫర్లు రామప్ప ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

# మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.




### హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

### హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..

## వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు. రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

**ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..**

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

**వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో**

వెదజల్లటం రైతుకు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

## చదువుకు దూరంగా చిన్నారులు



బడి బయటే బాల్యం బండబారిపోతున్నది. ఆట పాటల్లో, చదువు సంధ్యల్లో మునిగితేలాల్సిన పిల్లలు ఏదో ఒక కారణంతో పలకాబలపానికి దూరమైపోతున్నారు. బడికి వెళ్లాల్సిన బాల్యానికి 6 నుంచి 17 సంవత్సరాల వయసును కొలమానంగా తీసుకుంటారు. ఈ వయోపరిధిలోని పిల్లలు బడిలో ప్రాథమిక లేదా హైస్కూల్ విద్యలో నమోదై ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఈ వయసు పిల్లలు చదువులు మానేయడం అంతకంతకూ పెరుగుతున్నది. ఓవైపు నమోదు తగ్గిపోతున్నది. మరోవైపు మధ్యలో చదువు మానేసేవారి సంఖ్యా పెరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 2025లో ఇలాంటి పిల్లల సంఖ్య 27.2 కోట్లు దాటింది. యునెస్కో విశ్వ విద్యా పర్యవేక్షణ (జెమ్) బృందం తాజా నివేదిక ఈ వివరాలు వెల్లడించింది. బడికి వెళ్లలేని/వెళ్లని చిన్నారుల సంఖ్య గతేడాది అంచనాలతో పోలిస్తే స్వల్పంగా (3.1%) పెరగడం గమనార్హం. మొత్తంగా చూస్తే బడివయసు పిల్లల్లో చదువుకోనివారు ప్రాథమిక దశ పిల్లలు 11 శాతం (7.8 కోట్లు), దిగువ సెకండరీ దశ పిల్లలు 15 శాతం (6.4 కోట్లు), ఎగువ సెకండరీ దశ పిల్లలు 31 శాతం (13 కోట్లు) ఉన్నారు. రాజకీయ అస్థిరతలు, పేదరికం, వసతుల లేమి ఇందుకు ప్రధాన కారణాలని చెప్పక తప్పదు. ఘర్షణాత్మక ప్రాంతాల్లో బడికి వెళ్లలేని పిల్లల సంఖ్య రికార్డులకు ఎక్కిన దానికన్నా తక్కువే ఉంటుందని నివేదిక సూచించింది. ఉదాహరణకు గాజా వంటి నిత్య సంక్షుభిత ప్రాంతాల్లో లెక్కలు తీయడమూ అనేక ఇబ్బందులతో కూడుకుని ఉంటుందనేది తెలిసిందే. పిల్లలు చదువుకోలేకపోవడానికి లింగవివక్ష కూడా కారణమవుతున్నది. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్న తర్వాత బాలికలు బడికి వెళ్లవద్దని నిషేధం విధించడంతో ఎందరో చదువుకు దూరమయ్యారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 (ఎస్డీజీ-4) అనే చొరవను చేపట్టింది. ఇందులో ప్రభుత్వాలు తమతమ జాతీయ లక్ష్యాలు సాధిస్తే 2030 నాటికి చదువుకోలేని పిల్లల సంఖ్య 16.5 కోట్లకు తగ్గుతుందని అంచనా వేశారు. అయితే ఈ ఏడాది ఈ లక్ష్య సాధనలో 4 శాతం వెనుకబడిపోవడంతో 7.5 కోట్ల లోటు ఏర్పడటం ఆందోళన కలిగిస్తున్నది. ఎస్డీజీ-4లో ఇండియా మిశ్రమ ఫలితాలు సాధించడం గమనార్హం. భారత్ స్కోర్ కొంత మెరుగుపడినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా వెనుకబడి ఉన్నది. ప్రైమరీ స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంలో, ప్రీ-ప్రైమరీ టీచర్ల అర్హతల్లో ముందంజ సాధించినప్పటికీ తొలినాళ్ల శిశువిద్యలో, చూచి చదవడం వంటి విషయాల్లో సమస్యలున్నాయి. లక్ష్యాల సాధనకు మరింత ఉధృతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెప్తున్నది. కంప్యూటర్ యుగం నుంచి కృత్రిమమేధలోకి ఎగబాకుతున్న ప్రపంచంలో ఇంకా చదువుకు దూరమైన చిన్నారులు ఉండటం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అత్యాధునిక ఆయుధాలతో అతి సూక్ష్మ లక్ష్యాలను సైతం ఛేదించగలుగుతున్న నేటి రోజుల్లో చిన్నారుల భవితవ్యంపై ప్రభావం చూపే విద్యా లక్ష్యాలను చేరుకోకపోవడం క్షంతవ్యం కాదు. చిన్నారులందరికీ ఎలాంటి వివక్షలు లేకుండా చదువు అందుబాటులోకి తేవడం రేపటి భవితకు భరోసా అని చెప్పక తప్పదు.

## పడక గది పచ్చగా..




పడక గది పచ్చగా కళకళలాడాలంటే.. కుండీల్లో మొక్కలను పెంచుకోవాల్సిందే! కాకుంటే.. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే సూర్యరశ్మి కావాల్సిందే! అలాంటప్పుడు సూర్యరశ్మి అవసరం లేని మొక్కలను ఎంచుకుంటే చాలు. కొన్ని మొక్కలు తక్కువ కాంతిలోనే చక్కగా పెరుగుతాయి. కాబట్టి, బెడ్రూములోనూ వాటిని భేషుగ్గా పెంచుకోవచ్చు.

**ఫిలోడెండ్రాన్ ప్లాంట్ :** గాలిని శుద్ధి చేయడంలో ఈ మొక్క సమర్థంగా పనిచేస్తుంది. కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇల్లు కట్టుకున్నవారికి ఈ మొక్క వరంలాంటిదే! దీన్ని కుండీలో పెంచుకొని.. పడగ గదిలో ఓ మూలన పెట్టేస్తే చాలు. తగినంత సూర్యరశ్మి లేకున్నా.. చక్కగా పెరుగుతుంది. గాలిని శుద్ధి చేస్తుంది. దీన్ని పెంచడం కూడా చాలా సులభం. చీడపీడలు సోకే అవకాశం కూడా ఉండదు. తగినన్ని నీళ్లు పోస్తే సరిపోతుంది.

**సింగోనియం ప్లాంట్ :** దీనికే 'యారోహెడ్' అని పేరు. ఈ మొక్క ఆకులు బాణపు తలల్లా ఉంటాయి. కాబట్టే.. ఆ పేరొచ్చింది. ఇవికూడా సులభంగా పెరుగుతాయి. ఆక్సిజన్‌ను పుష్కలంగా అందిస్తుంది. గాలిని శుద్ధి చేస్తుంది. చిన్నచిన్న కుండీల్లోనూ చక్కగా పెరుగుతాయి. పడక గదికి కొత్త అందాన్ని తీసుకొస్తాయి.

# బనకచర్లతో మళ్లీ జలకుట్రలు



తెలంగాణది ఒడువని ముచ్చట. విలీనంతోనే విస్మరణకు గురైంది. ఉమ్మడి ఏలికల పాలనలో వివక్షకు గురైంది. కండ్లముందు పారుతున్న కృష్ణమ్మ, గోదావరితో గొంతు తడుపుకోలేని దుస్థితి. ఉద్యమ ఆకాంక్షగా నీళ్లు నిలవడమే అందుకు తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ పదేండ్ల పాలనలో తరలిపోయిన జలాలు మళ్లొచ్చాయి. నదులు బీళ్లను ముద్దాడాయి. మాగాణాలుగా మార్చే యజ్ఞక్రతువు కొనసాగింది. కానీ, నేడు కేంద్ర సర్కారు దన్నుతో మళ్లీ ఉమ్మడి జలకుట్రలకు తెరలేచింది. గోదావరిని కొల్లగొట్టే ఎత్తులకు ఏపీ సిద్ధమైంది. వరదజలాల మాటున కృష్ణాలో చేసిన పన్నాగాలతో గోదావరిలో ప్రణాళికలను రూపకల్పన చేసింది. దానిపేరే గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు. చంద్రబాబు మాటల్లో చెప్పాలంటే ఇది ఏపీకి గేమ్‌చేంజర్. కానీ, తెలంగాణకు మాత్రం చాలా డేంజర్. గోదావరి జలాల్లో ఉమ్మడి ఏపీ వాటా 1,480 టీఎంసీలు. అందులో తెలంగాణ ప్రాంతానికి ఉమ్మడి రాష్ట్ర పాలకులు కేటాయించినవే 968 టీఎంసీలు. కానీ, అన్నీ కాగితాల మీదనే. ఆ మేరకు నీటి వినియోగానికి అనుగుణంగా తెలంగాణ భూభాగంలో ఒక్క భారీ ప్రాజెక్టూ కట్టలేదు. తెలంగాణ సమాజం పోరాటాలు చేస్తే, ప్రజలను మభ్యపెట్టేందుకు నీటిలభ్యత లేని చోట ప్రాజెక్టులను కట్టారు. వాటి పరిస్థితి ఏమంటే 'చూసుక మురువ.. చెప్పుక ఏడువ' అన్నట్లుండె. మొత్తంగా తెలంగాణ ఏర్పడేనాటికి నీటివాటాలో 200 టీఎంసీలను కూడా వినియోగించుకోలేని దీనస్థితి. తెలంగాణ ఇంచు ఇంచుపై అవగాహన కలిగిన, నీటివనరులను ఔపోసన పట్టిన ఉద్యమ నాయకుడు కేసీఆరే రాష్ట్ర సారథిగా బాధ్యతలు చేపట్టడంతో పరిస్థితి మారిపోయింది. ఉమ్మడి పాలకులు చేసిన కుట్రలన్నింటినీ బద్దలు కొట్టేందుకు వజ్రాయుధాన్ని సంధించారు. అదే కాళేశ్వరం ప్రాజెక్టు. గోదావరిపై ఎస్సారెస్పీ దిగువ నుంచి రాష్ట్ర సరిహద్దు వరకు వరుసగా బరాజ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం.. వాటిని ప్రాజెక్టు కాలువలతో అనుసంధానించడం వంటి బీఆర్ఎస్ సర్కారు అమలుచేసిన బహుముఖ వ్యూహాలతో గోదావరిలో తెలంగాణ నీటి వినియోగ వాటా 500 టీఎంసీలకుపైగా పెరిగింది. అందుకు పంటల దిగుబడే నిలువెత్తు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా మారిన మరుక్షణం నుంచి, ఢిల్లీ పెద్దల దన్నుతో చంద్రబాబు గోదావరిని చెరబట్టే ప్రణాళికలను అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణ జలహక్కుల కాలరాసేందుకు పూనుకున్నారు. ఏపీ ప్రభుత్వం దాదాపు రూ.80 వేల కోట్లతో గోదావరి- బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టడం అందులో భాగమే. ప్రాజెక్టు ద్వారా తొలుత రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల గోదావరి వరద జలాలను పోలవరం డ్యామ్ కుడి కాలువ ద్వారా ప్రకాశం బరాజ్‌కు, అక్కడి నుంచి పల్నాడు జిల్లాలో 150 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్న బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, ఆపై పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ దిగువన బనకచర్ల హెడ్‌రెగ్యులేటరీకి మళ్లిస్తారు. తద్వారా పెన్నా బేసిన్‌కు తరలిస్తారు. ఇదీ క్లుప్తంగా జీబీ లింక్ ప్రాజెక్టు ప్రణాళిక.

గోదావరిలో నికర జలాలు అంటే గ్యారెంటీగా వచ్చేవి. వరద జలాలు అంటే రాష్ట్రాలకు కేటాయించిన నికర జలాలు పోగా, అదనంగా దొర్లిపోయే జలాలు. వాస్తవానికి ట్రిబ్యునల్ అవార్డులో ఎక్కడా గోదావరిలో నికర, మిగులు జలాల విభజన లేదు. అందుబాటులోని అన్ని జలాలను కలిపే నీటిలభ్యతను లెక్కగట్టి, ఆ మేరకు బేసిన్ రాష్ట్రాలకు జలాలను ట్రిబ్యునల్ పంపిణీ చేసింది. కానీ, ఏపీ మాత్రం వరద జలాలు అంటూ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా కొత్తపాట పాడుతున్నది. ఏపీ ఇప్పటికే తన వాటా 512 టీఎంసీలు కాదు, 715 టీఎంసీలని వాదిస్తున్నది. గోదావరిలో తెలంగాణ వాటాను నిరాకరిస్తున్నది. అందుకు అనుగుణంగానే జీబీ లింక్ ప్రాజెక్టు నీటిలభ్యతను ప్రతిపాదించిందంటేనే పరిస్థితి అర్థమవుతున్నది. ఇప్పటికే గోదావరి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని ఏపీ కోరింది. త్వరలోనే దానిపై ఏదో ఒక నిర్ణయం వెలువడే అవకాశమున్నది. ట్రిబ్యునల్ ఏర్పాటుకు ముందే ప్రాజెక్టును చేపట్టి, ఆ తర్వాత చారిత్రక రక్షణ కింద నీటి వాటా కోరాలన్నదే ఏపీ దురుద్దేశం. కృష్ణా బేసిన్‌లో ఏపీ గతంలో ఇలా వాదనలు చేసే జలాలను దక్కించుకుంది కూడా. గోదావరిలోనూ అదే విధానాన్ని అనుసరిస్తున్నదని స్పష్టంగా తెలుస్తున్నది. అదే జరిగితే తెలంగాణ వాటాకు గండి పడే అవకాశముంది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 968 టీఎంసీల్లో దాదాపు 830 టీఎంసీల వినియోగానికి కేసీఆర్ సర్కారు ప్రణాళికలను రూపొందించింది. ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. కేసీఆర్ సర్కారు రూపకల్పన చేసిన ప్రాజెక్టుల్లో ఇప్పటికే చాలా వాటికి అనుమతులు సాధించింది. సమ్మక్కసాగర్, వార్ధాతోపాటు పలు ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉంది. కానీ, అవేవీ రాకముందే జీబీ లింక్ ప్రాజెక్టును ఏపీ చేపట్టడం, కేంద్రం అనుమతులు ఇవ్వడమంటే తెలంగాణ జలహక్కులకు గొడ్డలిపెట్టు లాంటిదే. రేవంత్‌రెడ్డి భుజం మీద తుపాకీ పెట్టి తెలంగాణ నీళ్లను దోచుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఈ కుట్రను ముందే పసిగట్టిన కేసీఆర్ దాన్ని భగ్నం చేసేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావుతో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించారు. తద్వారా మన నీళ్లను చంద్రబాబు ఏ విధంగా దోచుకుపోతున్నారో, అందుకు రేవంత్‌రెడ్డి ఎలా సహకరిస్తున్నారో తెలంగాణ సమాజానికి పూసగుచ్చినట్టు చెప్పారు. ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న ఒకే ఒక లక్ష్యం మన నీళ్లను మనం కాపాడుకోవడమే. రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు చంద్రబాబుకు దాసోహమై మన నీళ్లను దోచుకునేందుకు సహకరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## ధనియాలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!

జశీతీఋఅనవతీ ూవవసం ఔ్‌వతీ% ఎ ధనియాలను మనం వంటి ఇంటి మసాలా దినుసులుగా ఎప్పటినుంచో ఉపయోగిస్తున్నాం. అయితే ఆయుర్వేద ప్రకారం ఈ దినుసులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పలు ఆయుర్వేద ఔషధాల తయారీలోనూ ధనియాలను ఉపయోగిస్తారు. అలాగే మసాలా వంటకాల్లోనూ వీటిని వాడుతారు. అయితే కేవలం రుచి, వాసనను అందించడమే కాదు, మనకు ఇవి ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తాయి. ధనియాలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలతో తయారు చేసే నీళ్లను తాగితే ఎంతో మేలు జరుగుతుందని వారు చెబుతున్నారు. ధనియాల నీళ్లను తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి సమస్యలు తగ్గిపోతాయి.



**షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..**

ధనియాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. శరీరం ఇన్సులిన్‌ను బాగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ధనియాల నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. వీటిల్లో క్వర్సెటిన్, టెర్పినైన్, టోకోఫెరాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. ధనియాల నీళ్లను తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**ఏ సమయంలో తాగాలి..?**

బరువు తగ్గాలనుకునే వారు, లివర్ వ్యాధులు ఉన్నవారు, చర్మ సమస్యలకు కూడా ధనియాల నీళ్లు ఎంతగానో పనిచేస్తాయి. ధనియాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. మోకాళ్లు, కీళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ధనియాల నీళ్లను తాగితే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. నీరసం, అలసట తగ్గిపోతాయి. ధనియాల నీళ్లను రోజూ ఉదయం పరగడుపునే తాగవచ్చు. లేదా భోజనం చేయడానికి 45 నిమిషాల ముందు తాగాలని ఆయుర్వేదం చెబుతోంది. ధనియాలను రాత్రి పూట నీటిలో నానబెడితే మరుసటి రోజు మొత్తం ఆ నీళ్లను కొద్ది కొద్దిగా కూడా తాగుతూ ఉండవచ్చు.

**ఇలా కూడా చేయవచ్చు..**

ఇక ధనియాల నీళ్లను కేవలం ధనియాలను నానబెట్టి మాత్రమే కాదు, ధనియాలను నీటిలో వేసి మరిగించి కూడా తయారు చేయవచ్చు. ఇలా ఏ రకంగా అయినా సరే ధనియాల నీళ్లను తయారు చేసి తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ధనియాలు అనేక వ్యాధులను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయని అంటున్నారు. అలర్జీలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ధనియాల నీళ్లను తాగకూడదు.

## రోజు దీన్ని 2 కప్పులు తాగితే చాలు.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గరి నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను అధికంగా తాగుతుంటారు. వాతావరణం చల్లగా ఉంటే టీ, కాఫీలు ఇంకా ఎక్కువగా తాగుతారు. అయితే టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని, దీంతోపాటు టీ, కాఫీ తాగిన ఫీలింగ్ కూడా కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే మనకు తాగేందుకు అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొంబుచా టీ కూడా ఒకటి. టీ, చక్కెర, బ్యాక్టీరియా, ఈస్ట్‌ను కలిపి పులియబెట్టి ఈ టీ పొడిని తయారు చేస్తారు. దీన్నే కొంబుచా టీ అంటారు. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంబుచా టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వారు అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ అంటే పులియబెట్టబడింది కనుక ఈ టీని సేవిస్తే ప్రోబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అంటే ఈ టీ మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గిపోతుంది. విరేచనాలు, ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ (ఐబీఎస్) వంటి సమస్యలు ఉన్నవారు కొంబుచా టీని సేవిస్తుంటే ఉపశమనం లభిస్తుంది. కొంబుచా టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండడం వల్ల ఈ టీని సేవిస్తుంటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, వయస్సు మీద పడడం వల్ల వచ్చే జబ్బుల నుంచి రక్షణ పొందవచ్చు.

**లివర్ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఈ టీని తాగుతుంటే అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. లివర్ సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. ముఖ్యంగా మద్యం కారణంగా వచ్చిన ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. కొంబుచా టీని తాగితే మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..**

ఈ టీని తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గిపోతాయి. కొంబుచా టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కొంబుచా టీని తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ టీ బరువును కూడా తగ్గించగలదు. దీన్ని తాగితే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ టీని డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇలా కొంబుచా టీని రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# శత్రువు వెన్నులో వణుకుపుట్టించేలా.. 850 కామికేజ్ డ్రోన్లను కొనుగోలు చేయనున్న భారత్! వీటి ప్రత్యేకత ఇదే..



ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలతో, భారత సైన్యం 850 ఆత్మాహుతి (లూటరింగ్ అటాక్) డ్రోన్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డ్రోన్‌లు త్రివిధ దళాలను, ప్రత్యేక దళాలను బలోపేతం చేస్తాయి. భవిష్యత్తులో 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని సైన్యం యోచిస్తోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఆపరేషన్ సిందూర్ నుండి నేర్చుకున్న పాఠాలను ఆధారంగా చేసుకుని, భారత సైన్యం 850 ఆత్మాహుతి డ్రోన్‌లను కొనుగోలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ డ్రోన్‌లను త్రివిధ రక్షణ దళాలు, ప్రత్యేక దళాలను బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. భారత సైన్యం ప్రతిపాదన సేకరణ చివరి దశలో ఉంది. ఈ నెల చివరి వారంలో జరగనున్న డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఉన్నత స్థాయి సమావేశంలో దీనికి ఆమోదం లభించే అవకాశం ఉందని సమాచారం. ఈ ప్రతిపాదన కింద దేశీయంగా అభివృద్ధి చేయబడిన లాంచర్లతో కూడిన సుమారు 850 లూటరింగ్ అటాక్ డ్రోన్‌లను సైన్యానికి అందించనున్నారు. భారత సైన్యం ఇప్పటికే వివిధ వనరుల నుండి సేకరించిన ఇటువంటి డ్రోన్‌లను పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఇప్పుడు భవిష్యత్తులో దాని అన్ని పోరాట విభాగాలను సన్నద్ధం చేయడానికి సుమారు 30,000 డ్రోన్‌లను ప్రవేశపెట్టాలని భావిస్తోంది. సైన్యంలోని ప్రతి పదాతిదళ బెటాలియన్‌లో ఇప్పుడు ఒక అశ్విని ప్లాటూన్ ఉంటుంది. ఈ ప్లాటూన్ శత్రు స్థానాలపై దాడి చేయడానికి, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో ఉపయోగించే డ్రోన్‌లను నిర్వహించడానికి బాధ్యత వహిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత సైన్యం విస్తృతంగా డ్రోన్‌లను ఉపయోగించింది. ఆపరేషన్ మొదటి రోజున భారత్ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలలో ఏడింటిని నాశనం చేసింది. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ చర్య జరిగిన విషయం తెలిసిందే.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఆ విషయం 10 గంటల ముందే తెలుస్తుంది.. రైల్వే శాఖ అధికారిక ప్రకటన



రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న రైలు టిక్కెట్ల ధృవీకరణ వివరాలు, తొలి రిజర్వేషన్ చార్ట్ రైలు బయల్దేరడానికి 10 గంటల ముందే విడుదల అవుతుంది. ప్రయాణికులు చివరి నిమిషంలో ఆందోళన చెందకుండా, తమ సీటు లేదా బెర్త్ ఖరారైందా లేదా అని ముందుగానే తెలుస్తుంది. ఎక్కడికైనా దూర ప్రాంతాలకు ప్రయాణించాలంటే చాలా మంది చేసే పని రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడం. కొంతమంది రెండు మూడు రోజుల ముందే టిక్కెట్లు బుక్ చేసుకుంటూ ఉంటారు. అయితే అప్పటికే ఆ రైలు టిక్కెట్లు అయిపోయి ఉంటే, వెయిటింగ్ లిస్ట్‌లో ఉంటారు. అలా వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నవారికి సీట్లు బుక్ అయ్యాయా లేదా అనేది రైలు బయలుదేరే సమయానికంటే 10 గంటల ముందే తెలిసిపోతుంది. ప్రయాణికుల రిజర్వేషన్ వివరాలతో కూడిన తొలి జాబితాలను రైలు బయల్దేరే సమయానికంటే 10 గంటల ముందే సిద్ధం చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. దీనికి సంబంధించిన రైల్వే శాఖ అధికారిక ప్రకటన విడుదల చేసింది. దూర ప్రాంతాల నుంచి వేరే స్టేషన్లకు వెళ్లి రైలును అందుకోవాల్సినవారికి తమ బెర్తు, సీటు ఖాయమైందో లేదో స్పష్టంగా తెలిస్తే చివరిక్షణంలో హైరానా పడాల్సిన పనిలేకుండా రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తెల్లవారుజామున 5.01 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య బయల్దేరే రైళ్లకు తొలి చార్టును ముందురోజు రాత్రే రూపొందిస్తారు. మధ్యాహ్నం 2.01 గంటల నుంచి రాత్రి 11.59 గంటల వరకు, అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల మధ్య బయల్దేరే రైళ్ల తొలిచార్టును ఇదే విధంగా తగినంత ముందుగా రెడీ చేస్తారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అన్ని జోనల్ కార్యాలయాలకు రైల్వే మంత్రిత్వశాఖ ఆదేశాలిచ్చింది.

# ఆర్‌బీఐ మరో బిగ్ డెసిషన్.. ఈఎంఐలు, లోన్లు, క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్..




ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. సిబిల్ స్కోర్ రిపోర్టింగ్ విషయంలో పలు మార్పులు చేసింది. రుణాలు, క్రెడిట్ కార్డుల మంజూరుకు సిబిల్ స్కోర్ ఎంత ముఖ్యమనేది మనందరికీ తెలిసిందే. మినిమం 700 సిబిల్ స్కోర్ లేకపోతే మీకు లోన్లు, క్రెడిట్ కార్డులు రావు. క్రెడిట్ స్కోర్ ఆర్థికపరంగా ఎంత ముఖ్యమనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మీరు ఫైనాన్షియల్‌గా ఎలా ఉన్నారనేది మీ క్రెడిట్ రిపోర్టును చూస్తే తెలిపిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితిని క్రెడిట్ రిపోర్టుతో ఎవరైనా అంచనా వేయవచ్చు. లోన్లు, క్రెడిట్ కార్డు పొందాలనుకునేవారికి సిబిల్ స్కోర్ అనేది అత్యంత ముఖ్యం. ఇప్పుడు క్రెడిట్ రిపోర్ట్‌కు సంబంధించి ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి వారానికి ఒకసారి బ్యాంకులు, ఎన్‌ఎఫ్‌బీసీ సంస్థలు క్రెడిట్ రిపోర్ట్ డేటాను సిబిల్ బ్యూర్‌కు అందించాల్సి ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనల్లో ఇప్పుడు మార్పులు చేసింది. కొత్త నిబంధనలు వచ్చే ఏడాది జులై 1 నుంచి అమల్లోకి రానున్నాయి.


### ఒక నెల నుంచి వారం వరకు..

గతంలో నెలకు ఒకసారి బ్యాంకులు, ఫైనాన్షియల్ సంస్థలు నెలకు ఒకసారి మాత్రమే కస్టమర్ల క్రెడిట్ రిపోర్టును అప్డేడ్ చేసి బ్యూరోకు పంపించాల్సి ఉండేది. కానీ ఈ ఏడాది జనవరి 1 నుంచి దానిని 15 రోజులకు మార్చారు. 15 రోజులకు ఒకసారి క్రెడిట్ రిపోర్ట్ అప్డేట్ చేసేలా ఆర్బీఐ ఆదేశాలిచ్చింది. ఇక వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి వారానికి ఒకసారి డేటాను ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మోసాల గుర్తింపును మెరుగుపర్చడం, వినియోగదారులకు ఖచ్చితమైన సమాచారం అందుతుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. తాజాగా విడుదల చేసిన క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్టింగ్ డైరెక్షన్స్,2025 ముసాయిదా సవరణలో ఈ మార్పులను ఆర్బీఐ విడుదల చేసింది.

### వారం రోజుల్లోనే పెరుగుదల

గతంలో మీరు లోన్‌కు సంబంధించి పెద్ద మొత్తంలో ముందస్తుగా చెల్లించినా లేదా క్రెడిట్ కార్డు బిల్లును ముందుగా క్లియర్ చేసినా సిబిల్ స్కోర్‌లో అప్డేట్ కావడానికి చాలా టైమ్ పట్టేది. అప్డేట్ అవ్వడానికి 30 నుంచి 40 రోజులు పట్టేది. ప్రస్తుతం అమల్లో ఉన్న 15 రోజులు పీరియడ్ వల్ల కూడా టైమ్ పడుతుంది. కానీ వారంలోనే అప్డేట్ అవ్వడం వల్ల మీ సిబిల్ అప్‌డేట్ అవ్వడానికి ఎక్కువ సమయం పట్టదు. మీరు ముందుగానే బిల్లు చెల్లిస్తే మీ సిబిల్ స్కోర్ వెంటనే అప్‌డేట్ అవుతుంది. ఇక మీ క్రెడిట్ స్కోర్ ఆధారంగా బ్యాంకులు ప్రీ-అప్రూవ్డ్ పర్సనల్ లోన్‌లు, టాప్-అప్‌లు లేదా క్రెడిట్ కార్డ్‌లను ఆఫర్ చేస్తూ ఉంటాయి. మీ సిబిల్ స్కోర్ త్వరగా అప్డేట్ వల్ల మీకు లోన్లు త్వరగా మంజూరయ్యే అవకాశలు ఉంటాయి. అంతేకాకుండా తక్కువ వడ్డీకే మీకు లోన్లు లభించే అవకాశం ఉంటుంది.

# ఎస్‌ఎన్‌ఎల్ నుంచి మార్కెట్‌ను షేక్ చేసే చీపెస్ట్ రీఛార్జ్ ప్లాన్.. రోజుకు రూ.5తో అన్నీ ఫ్రీ..




త్వరలో క్రిస్మస్, న్యూఇయర్ లాంటి వరుస పండుగలు వస్తున్న క్రమంలో టెలికాం కంపెనీలు ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. రీఛార్జ్ ఆఫర్లు, డిస్కౌంట్లను మొబైల్ వినియోగదారుల కోసం తీసుకొస్తున్నాయి. ప్రైవేట్ కంపెనీలకు పోటీగా ప్రభుత్వ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కూడా ప్రత్యేక ఆఫర్లను తీసుకొస్తుంది. కొత్త ఏడాది వచ్చేస్తోంది. చాలా వస్తువుల ధరలు మారనున్నాయ్. కొన్ని వస్తువుల ధరలు పెరగనుండటంతో ప్రజలపై అదనపు భారం పడనుంది. రూపాయి పతనంతో మొబైల్ ధరలు వచ్చే ఏడాది పెరగనుండగా.. రీచార్జ్ ధరలను కూడా భారీగా పెంచేందుకు టెలికాం కంపెనీలు రెడీ అవుతున్నాయి. దీంతో మొబైల్ మెయింటెనెన్స్ మరింత పెరగనుంది. ప్రైవేట్ కంపెనీలు రీఛార్జ్ ధరల పెంపుకు రంగం సిద్దం చేసుకుంటున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వ టెలికాం రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ కస్టమర్లకు ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా తక్కువ ధరకు రీఛార్జ్ ప్లాన్స్‌ను తెస్తోంది. బీఎస్ఎన్ఎల్ ప్రవేశపెట్టిన మరో చవకైన ఓ ప్లాన్ గురించి తెలుసుకుందాం.

### రోజుకు రూ.5తో చౌకైన ప్లాన్

బీఎస్ఎన్ఎల్ కొత్తగా రూ.347 ప్లాన్ తీసుకొచ్చింది. 50 రోజుల వ్యాలిడిటీతో కూడిన ఈ ప్లాన్‌లో అన్ లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చు. ఇక రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటాతో పాటు 100 ఎస్ఎంఎస్‌లు పంపుకునే సౌకర్యం ఉంది. అంటే రోజుకు రూ.5 కంటే తక్కువ ధరతో మీకు ఈ ప్లాన్ లభిస్తుంది. ప్రైవేట్ కంపెనీల రీఛార్జ్ ధరలు పెరుగుతున్న క్రమంలో వినియోగదారుల ఖర్చులు తగ్గించేందుకు బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ తీసుకొచ్చింది. ప్రైవేట్ టెలికాం కంపెనీలలో 50 రోజుల ప్లాన్ అంటే రూ.500 వరకు రీఛార్జ్ ఉంటుంది. కానీ అదే బీఎస్ఎన్ఎల్ రూ.150 తక్కువ ధరలో అందిస్తుంది. ఇక త్వరలో క్రిస్మస్ వస్తున్న క్రమంలో మరో ప్రత్యేక ప్లాన్ విడుదలకు బీఎస్ఎన్ఎల్ రెడీ అవుతోంది.

### త్వరలో బీఎస్ఎన్ఎల్ 5జీ

కొత్త ఏడాదిలో దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ 5జీ సర్వీసులను ప్రారంభించనుంది. ఇటీవలే లక్ష స్వదేశీ 4జీ మొబైల్ టవర్లను ఏర్పాటు చేసి ఓ మైలురాయి సాధించింది. వీటినే 5జీకే మార్చనున్నారు. వచ్చే ఏడాది ప్రారభంలోనే ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన కేంద్రాల్లో 5జీ సర్వీసులను ప్రారంభించనుంది.

# నిలిచిపోనున్న యూపీఐ, ఏటీఎం సేవలు.. బ్యాంక్ కస్టమర్లకు అలర్ట్




దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన కోటక్ మహీంద్ర బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేశాయి. ఆదివారం సిస్టమ్ మెయింటెనెన్స్ కారణంగా కొన్ని గంటల పాటు ఆన్‌లైన్ సేవలు నిలిచిపోనున్నాయి. యూపీఐ, నెట్ బ్యాంకింగ్, ఏటీఎం సేవలు నిలిచిపోనున్నాయి. ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన కోటమ్ మహీంద్రా బ్యాక్ తమ కస్టమర్లకు అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 21న ఆన్‌లైన్ డిజిటల్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని తెలిపింది. ఆ రోజున ఉదయం 3.30 గంటల నుంచి 4.30 గంటలకు వరకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోతాయని కస్టమర్లకు సూచనలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. మెయింటెనెన్స్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని వల్ల ఏయే సేవలు నిలిచిపోతాయనేది కూడా ప్రకటనలో వివరించింది. వాటి వివరాలు ఇప్పుడు చూద్దాం.

### నిలిచిపోనున్న సేవలు

కోటక్ బ్యాంక్ పాత యాప్ పనిచేయదు. ఇక కొత్త యాప్ కూడా వర్క్ అవ్వదు. అలాగే కోటక్ 811 అప్లికేషన్ సేవలు కూడా నిలిచిపోతాయి. ఇక నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఏటీఎం సేవలు కూడా నిలిచిపోతాయి. ఇక ఇతర అనుబంధ అన్‌లైన్ సేవలు కూడా ఆగిపోతాయి. అయితే రూ.20 వేలకు తక్కువగా ఉండే ఏటీఎం ట్రాన్సాక్షన్లపై ప్రభావం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంక్ స్పష్టం చేసింది. కస్టమర్లు ముందే అలర్ట్ అయి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. అవసరమైన సేవలు ముందే పొందాలని పేర్కొంది. నాణ్యమైన సేవలు అందించేందుకు బ్యాంకింగ్ సిస్టమ్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది.

### హెడ్‌డీఎఫ్ సేవలు బంద్

ఇక హెచ్‌డీఎఫ్‌సీ ఆన్‌లైన్ సేవలు ఈ నెల 21వ తేదీన అర్ధరాత్రి 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిలిచిపోతున్నాయి. ఆన్‌లైన్ సేవలైన యూపీఐ, నెట్ బ్యాంకింగ్ సేవలు బంద్ కానున్నాయి. మెయింటెనెన్స్ కారణంగా సేవల్లో అంతరాయం ఏర్పడనుంది.

# గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందా..? ఒక్క దెబ్బకు డౌట్లన్నీ క్లియర్ చేసిన FSSAI



గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందనే పుకార్లపై %ఖీూూా×% స్పందించింది. దేశంలో లభ్యమయ్యే గుడ్లు సురక్షితమైనవని, క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయనడానికి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేసింది. గుడ్లలో నైట్రోఫ్యూరాన్ మెటబాలైట్స్ ఉన్నాయన్న వార్తలను ఖండించింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. గుడ్డు తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిదని చిన్నతనం నుంచి అందరూ వినే ఉంటారు. ఎంతో మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల్లో గుడ్డు ముందు ఉంటుంది. అలాంటి గుడ్డు గురించి కొన్ని రోజులుగా పలు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందంటూ.. గుడ్లను క్యాన్సర్‌కు ముడిపెడుతూ సోషల్ మీడియాలో పలు పోస్టులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూా×%) స్పందించింది. అవన్నీ తప్పుడు వార్తలంటూ కొట్టిపారేసింది. దేశంలో లభ్యమవుతోన్న గుడ్లు సురక్షితమైనవి అంటూ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వాటిల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయని చెప్పేందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని స్పష్టం చేసింది. దీంతో గుడ్లపై ఉన్న డౌట్లు అన్ని ఒక్క దెబ్బకు క్లిక్ అయిపోయాయి. మన దేశంలో విక్రయించే గుడ్లలో నైట్రోఫ్యూరాన్ మెటబాలైట్స్‌ను గుర్తించినట్లు కొన్నిరోజులుగా పలు పోస్టులు వెలుగులోకి వచ్చాయి. 2011లో తీసుకువచ్చిన ఆహార భద్రత నిబంధలన ప్రకారం.. పౌల్ట్రీ, ఎగ్ ప్రొడక్షన్ జరిగే అన్ని దశల్లో నైట్రోఫ్యూరాన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారులు వెల్లడించారు.

# ఎంత సంపాదిస్తున్నా.. పొదుపు చేయలేకపోతున్నారా? ఈ అలవాట్లు మార్చుకోండి.. మీ డబ్బు కొండలా పెరుగుతుంది!




చాలా మంది మంచి ఆదాయం సంపాదిస్తున్నా, పొదుపు చేయడంలో ఇబ్బంది పడుతుంటారు. ఖరీదైన ఫోన్‌లు, %జువీ×%లు, సోషల్ మీడియా పోలికలు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి ఆధునిక జీవనశైలి అలవాట్లే దీనికి ప్రధాన కారణాలు. ఈ అలవాట్లను గుర్తించి, వాటిని మార్చుకుంటేనే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. చాలా మంది నెలకు రూ.లక్ష సంపాదించినా.. నెలాఖారుకు వచ్చేసరికి అప్పులు చేస్తుంటారు. పొదుపు అనే మాట మర్చిపోతారు. అది ఇంట్లో వివాదాలకు కారణం అవుతూ ఉంటుంది. ఏదైన అనుకోని ఆపద వస్తే ఇతరుల వద్ద చేయి చాపకతప్పదు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు చాలా మంది డబ్బు పొదుపు చేయాలనుకుంటారు. కానీ కేవలం అనుకుంటారు వాస్తవానికి వచ్చేసరికి చేయరు. మరి పొదుపు చేయకుండా అడ్డుపడుతున్న విషయాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఖరీదైన ఫోన్లు, ఇంటర్నెట్, నెట్‌ఫ్లిక్స్, ఫుడ్ డెలివరీ లేదా ఫిట్‌నెస్ యాప్‌ల కోసం ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు. కచ్చితంగా అవసరం అయితేనే వీటిని ఎంచుకోవాలి. ప్రజలు మొదట డబ్బు ఆదా చేసి, ఆ తర్వాత వస్తువులు కొనేవారు. నేడు ముందుగా %జువీ×%లు తీసుకుంటారు, తరువాత పొదుపు చేస్తారు. ఈఎంఐల కారణంగా రూ.70,000 ఫోన్ %జువీ×%లో చౌకగా అనిపిస్తుంది, కారు, ఇంటి %జువీ×%లు కలిసి ఆదాయంలో గణనీయమైన భాగాన్ని తీసుకుంటాయి. %జువీ×%లు పొదుపు చేయనియవు. ముందుగా ఈఎంఐలు తగ్గించుకోవాలి, పూర్తిగా వదిలించుకోవాలి. అప్పుడే మీరు పెద్ద మొత్తంలో డబ్బు పొదుపు చేయగలుగుతారు. గతంలో ప్రజలు తమను తాము తమ పొరుగువారితో పోల్చుకునేవారు. ఇప్పుడు వారు తమను తాము %×అర్ఘ్నస్త్రతీఘఎ%లో వేలాది మందితో పోల్చుకుంటున్నారు. మంచి ఇళ్ళు, విదేశీ ప్రయాణం, ఖరీదైన కార్లు ఇలా ప్రతిదీ సోషల్ మీడియాలో ఇతరుల్లా కనిపించాలని అనుకుంటున్నారు. ఈ ఒత్తిడి మనం అవసరం లేనప్పుడు కూడా ఖర్చు చేయవలసి వస్తుంది. ఈ అలవాటును మార్చుకోవాలి. వీప్రజలు 20-30 సంవత్సరాలు ఒకే ఉద్యోగం చేసేవారు. నేడు ఎప్పుడైనా ఉద్యోగాలు కోల్పోవచ్చు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్టు, తరచుగా ఉద్యోగ మార్పులు ఒక సాధారణ భయం. అందువల్ల ప్రజలు దీర్ఘకాలిక పెట్టుబడుల జోలికి వెళ్లడం లేదు.

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజే నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ డం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ డం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత



దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదబరింతంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డ్‌ను తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డ్‌ను కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.



# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్-సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 s స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కేరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమా నులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com